بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక

Weekly **BADAR**
Qadian

www.akhbarbadrqadian.in

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

సంపుటి 6 సంచిక 29

వార్షిక చందా 575/-రూ॥

**22 జులై, 2021 క్రీ, శ.** **22 వఫా 1400 హి, శ.**

**11 జుల్ హజ్ 1442 హి, ఖ.**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

یٰۤاَیُّہَا الَّذِیۡنَ اٰمَنُوۡا لَا تَتَّخِذُوا الَّذِیۡنَ
اتَّخَذُوۡا دِیۡنَکُمۡ ہُزُوًا وَّلَعِبًا مِّنَ الَّذِیۡنَ
اُوۡتُوا الۡکِتٰبَ مِنۡ قَبۡلِکُمۡ وَالۡکُفَّارَ اَوۡلِیَآءَ ۚ
وَاتَّقُوا اللّٰہَ اِنۡ کُنۡتُمۡ مُّؤۡمِنِیۡنَ

అనువాదం: ఓ విశ్వాసులారా! మీ కంటే పూర్వము పవిత్ర గ్రంథము నొసంగబడిన వారిలో నుండి మీ ధర్మమును పరిహసించి, బొమ్మలాటగా భావించు అవిశ్వాసులను తమ మిత్రులుగా చేసుకొనకుము. మీరు విశ్వాసులే అయినచో అల్లాహ్‌కు భయపడుము. ( మాయిదా: 58).

కొందరు కేవలం తమ గొప్పతనం, తెల్పుకొనుటకు మరియు కాలక్షేపాణికి తమ స్వప్నాలగూర్చి చెప్పుకుంటారు. మరికొందరు తమ దృష్టిలోని నిజమైన స్వప్నాలను, వాణులను తమకు తాము ఇమాంలమని, ధర్మకర్తలమని, అవతారలమని అర్థం చేసుకొనేలా ప్రచారం చేసు కొంటున్నారు.

**ఉపదేశము: సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం.**

నేటి కాలంలో ఏ విధముగానైతే వందలాది ఉపద్రవములు మరియు చెడు ఆచారములు జనించు చున్నాయో అధే విధముగా జనించిన మరో భయానక ఉపద్రవము ఏమనగా ఏ స్థాయికి చెందిన దైవవాణి, ఏ స్థితిలో వచ్చిన స్వప్నం విశ్వాసభరితమైనదో మరియు ఏ పరిస్థితులలో అవి దేవునివి కాకుండ దయ్యపు వాక్యలు అవుతాయో మరియ దేవుని వాక్యాలు (హాషియా లో చదువుము) కాకుండ మానవుని కల్పితాలు అవుతాయో అనే వాస్తవాలు జనులలో అనేకులకు తెలియనే తెలియవు, షైతాన్ మానవుని భయంకరమైన శత్రువని గుర్తుంచుకోవాలి, అది అనేక మార్గాల ద్వార మానవున్ని నాశనం చేయాలని చూస్తూ ఉంటుంది. బహుశ అప్పుడప్పుడు షైతాన్‌చూపించె స్వప్నంకూడ నిజమైపోతుంది. అదే విధంగా అప్పుడప్పుడు షైతాను అవతరింపజేయు వాణి కూడ నిజమై పొతుంది. ఎందుకనగా షైతాన్ అనునది ఒక పెద్ద మోసం, అందుకే అప్పుడప్పుడు కొన్ని సత్యాలు పలికి, పలకించి మోసం చేసన్తూ మానవుని విశ్వాసాన్ని లాగేసుకుంటుంది. ఆ ఏవరైతే తమ నిజాయితి మరియు విధేయత, కల్గి అల్లాహ్ ప్రేమలో అత్యున్నత స్థాయకి చేరుదురో వారిపై షైతాన్ ప్రభావం చూపించలేదు. అందుకే అల్లాహ్ ఇలా తెల్పెను. “ ఇన్న ఇబాది లైసలక అలైహం సుల్తాన్” వారి ఆనవాలు ఏమిటనగా అల్లాహ్ అనుగ్రహపు వర్షం వారిపై కురుస్తూ ఉంటుంది. అంతే గాకుండ అల్లాహ్ స్వీకరించిన దు:ఆల చిహ్నాలు మరియు ఉధాహరణలు వారిలో వేల సంఖ్యలో కనిపిస్తూ ఉంటాయి. కాని బాధకర విషయం ఏమనగా అనేకులు షైతాన్ అరచేతిలోనే బంధీలై ఉన్నారు. అయిన కూడ తమ స్వప్నాలతో వాణులపై నమ్మకాన్ని పెంచుకొని తమ అక్రమ మార్గాపు నమ్మకాలు, అపవిత్ర విశ్వాసాలను ,ఆస్వప్నాల ద్వారా, ఆ వాణిల ద్వారా ఇతరులకు అంటగట్టాలని చూస్తుంటారు. అంతేగాకుండ అట్టి స్వప్నాలను, వాణులను సాక్ష్యంగా చూపిస్తూంటారు. ఆ తరువాత ఆ స్వప్నాలను, వాణులను ప్రచారం చేస్తు ప్రజలు స్వచ్ఛమైన ధర్మన్ని అపహాస్యం చేయాలని, లేదా దేవుని అవతారులను ప్రజల దృష్టిలో ఒక సాధారణ మానవునిగా చూపించాలని అనుకుంటారు. లేదా స్వప్నాల ద్వారా, వాణుల ద్వారా ఏదైన ధర్మము స్వచ్ఛమైనప్పుడు తమ అభిమాతాన్ని కూడ ఒక ధర్మాంగా స్వీకరింపజేయాలని ప్రయత్నిస్తుంటారు. కొందరు మాత్రం తమ స్వప్నాలను, వాణులను తమ ధర్మపు సత్య నిదర్శనంగా చెప్పుకొరు. ఎందుకనగా స్వప్నాలు, వాణులు ఒక సత్యమైన ధర్మానికి, లేదా ఒక నిజాయితగల మానవుని యొక్క నిదర్శనంగా భావించరు. అందుకే వారి స్వప్నాలను, వాణులను గూర్చి తెలిక ప్రచారం చేసుకుంటారు. మరి కొందరు కేవలం తమ గొప్పతనం, తెల్పుకొనుటకు మరియు కాలక్షేపాణికి తమ స్వప్నాలగూర్చి చెప్పుకుంటారు. మరికొందరు తమ దృష్టిలోని నిజమైన స్వప్నాలను, వాణులను తమకు తాము ఇమాంలమని, ధర్మకర్తలమని, అవతారలమని అర్థం చేసుకొనేలా ప్రచారం చేసు కొంటున్నారు. ఈ దేశంలో అధికంగా పేరుగుతున్నా చెడులు ఇవి. ఇలాంటి వారిలో ఆధ్యాత్మికత, సత్కార్య గుణములు జనించుటకు బదులు గర్వం, పొగరు, అధికంగా పేరిగిపోయినాయి. ఇందు మూలంగానే సత్య అసత్యాల మధ్య గల భేదాలను తెలియజేయుటకు నేను సంఛికను వ్రాయదల్చినాను. ఎందుకనగా కొందరు తెలివి తక్కువ వారు ఇలాంటి జనుల మాటలలో పడి కష్టాలను ఎదుర్కోవడాన్ని నేను చూస్తున్నాను. ప్రత్యేకించి ఇలాంటి సంధర్బాలు ఎప్పుడు ఎదురవుతాయనగా ఉదా॥ జైయిద్ తన స్వప్నం లేదా వాణి పై నమ్మకం కుదుర్చోకొనిన తరువాత బకర్ జైయద్‌కు పోటిగా తన స్వప్నం లేదా వాణిల గొప్పధనం చాటు కొదల్చినప్పుడు జైయిద్ బకర్‌ని మార్గ భ్రష్టుడని ఆదేశాలు జారి చేస్తాడు. అదే విధముగా మూడో వ్యక్తి ఖాలిద్ తన గొప్పధనం చాటుకోదలచుకొన్నచో ఆ ఇరువురిపై “ మార్గభ్రషుటలు” అని ఆదేశాలు జారి చేస్తాడు. ఆశ్చకర్య విషయం ఏమటంటె ముగ్గుర తమ స్వప్నాలు, వాణులు సత్యమైనవే అని ప్రచారం చేసుకుంటారు. అంతేగాక తమ భవిష్యవాణులు కొన్ని పూర్తి అయినాయి అని నిరూపించుకొనుటకు కొన్ని సాక్షా లను కూడ చూపెడుతారు. ఇలాంటి వారి విభేదాలు, పరస్పర జగడాలు మరియు వ్యతరేఖతలను చూపి సాధారణ మానవులు మోసపోయే అవకాశాలు ఎక్కువగా గలవు. ఎందుకనగా దేవుడు ఒక్కడే అయినప్పుడు జైయిద్‌కు ఒక రకమైన సందేశాన్ని, బకర్‌కు మొదటి సందేశానికి భిన్నంగా, ఖాలిద్‌కు ఆ రెండు సందేశాలకు పూర్తి భిన్నంగా ఎందుకు వాణిలను అవతరింప జేస్తాడు. ఇలాగైతే మూర్ఖులకు దేవుని పైనే అవిశ్వాసం ఏర్పడుతుంది. ఏమైనప్పటికి ఇలాంటి కార్యక్రమాలు సాధారణ మానవులు తప్పుద్రోవ పట్టుటకు కారణమగును. అప్పుడు వారి దృష్టిలో ప్రవక్తిత్వ పరంపర అనుమానం గానే మారుతుంది. ఇలాంటి స్థాయిలో సాధారణ జనులు మిక్కిలి ఇరకాటంలో పడుటకు మరో కారణం గలదు, అదేమనగా కొందరు అసత్యులు, చెడ్డవారు, వ్యభిచారులు మరియు దౌర్జన్యం చేయువారు, అధర్మికులు, దొంగలు, నీచులు, దేవుని ఆదేశాలకు వ్యతిరేకంగా ఆచరించు వారిపై కూడ అప్పుడప్పుడు సత్య స్వప్నాలు వస్తూంటాయి…. ఇప్పుడు సారాంశాము ఏమనగా ఇలాంటి స్వప్నాలు, వాణులను అనేక వర్గాల వారిపై అవతరిస్తాయి.

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

**అంతర్గత, బహిర్గతల పరిశుద్ధతల ప్రాధాన్యత:-**

❖ హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజియల్లాహ్ తాలా అన్హు ఇలా ఉల్లేఖించారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం రెండు సమాధుల ముందు నుండి వెళ్ళుచూ ఇలా తెలిపారు: వీరు శిక్షించబడుచున్నారు. ఏదో పెద్ద పాపం చేసినందుకు శిక్షించబడడం లేదు. మరల హుజూర్ (స) ఇలా తెలిపారు: వీరిలో ఒక చాడీలు చెప్పేవాడు. మరొకరు మూత్రం పోసుకున్నప్పుడు శుభ్రముగా కడుక్కునే వాడు కాదు. హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి మరల ఇలా తెలిపారు: ఇలా తెలిపిన తరువాత హుజూర్ (స) ఒక పచ్చని చెట్టుకొమ్మని తీసుకొని దానిని రెండు ముక్కలు చేశారు. ఆ రెండు ముక్కలను ఆ రెండు సమాధులలో నాటారు. మరల ఇలా తెలిపారు: ఈ కొమ్మలు ఎండిపోనంత వరకు వీరి శిక్షలను తగ్గించబడును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పుచున్నారు:

“ మేము దేవదూతలను, దైవ గ్రంథాలను, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అహదీస్ లను, స్వర్గ నరకములను, సమాధి శిక్షలను, దైవాభిష్టమును, ప్రళయ దినము వంటి వాటిని స్వశ్ఛమైన మనస్సుతో విశ్వసించుతాము. అదే విధముగా అంశాల విశ్లేషణను దైవాధార ముగానే సూచిస్తాము. ఎందుకనగా అంశాల భావాలను విశ్వసించి, వాటి విశ్లేషణను దైవానికి వదిలి వేయడమే ధర్మపరిరక్షణ అవుతుంది. ”

(మల్ఫూజాత్ సంపుటి 5, పుట 134, ప్రచురణ ఖాదియాన్ 2003)

❖ హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజి ఇలా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: ఒకవేళ ముసల్మానులలో ఏ ఒక్క ముసల్మానుడి ముగ్గురు పసి పిల్లలు ఏ కారణం చేతనైన మృతి చెందినచో అల్లాహ్ వారి తల్లిదండ్రులను తన దయాదాక్షణ్యాల ద్వారా తప్పకుండా స్వర్గంలో చేర్చుతాడు.

(సహి బుఖారి, కితాబుల్ జనాయిజ్ సంపుటి 2, ప్రచురణ 2006, ఖాదియాన్).

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

ప్రస్తుతం హజ్రత్ ఉమర్ రజియల్లాహు తాలా అన్హు ప్రస్తావన కొనసాగుచున్నది. హజ్రత్ ఉమర్ రజి తమ ఖిలాపత్ కాలంలో ఒక భవనాన్ని నిర్మించి అందులో పిండి, సత్తూ, ఖర్జూర పండ్లు, కిష్మిష్‌లు నిలువ చేసి ఉంచేవారు. ఆ భవనానికే దారే దఖీఖ్ అని నామకరణం చేశారు. వాటితో పాటు ఒక బాటసారికి కావలసిన అత్యవసర సామాగ్రిని కూడ ఆ భవనంలో నిలువ చేసేవారు. హజ్రత్ ఉమర్ రజితమ ఖిలాఫత్ కాలంలో మక్కా మరియు మదీనాల మార్గంలో బాటసారుల కొరకు కొన్ని సత్రాలను కట్టించారు.

ఒకసారి హజ్రత్ ఉమర్ రజి ఒక యాచకుడిని చూశారు, అతని జోలి పిండితో నిండి యున్నది. అతని జోలి నిండా పిండి ఉన్నప్పటికి అతడు యాచిస్తూనే ఉన్నాడు. వారు అతని నుండి పిండిని తీసుకొని ఒంటెల ముందు పారబోసారు. అతని జోలిని ఖాళి చేసి ఇప్పుడు యాచించుము అని అన్నారు. అలా వారు యాచకులను కూడ ఏదో ఒక పని చేసుకొని జీవించమని ఒత్తిడి చేసేవారని నిర్ధారణ అవుతుంది.

హజ్రత్ ఉమర్ రజిను చూడండి. వారి వైభవం, అధికారంను చూసి ఒకవైపు ప్రపంచంలో ఉన్నటు వంటి పెద్ద పెద్ద చక్రవర్తులే భయపడుతుండేవారు. ఈరాన్ మరియు ఈజిప్ట్‌లను పాలిస్తున్న ఆనాటి గొప్పగొప్ప రాజ్యాలే వణికిపోతుండేవి. కాని మరోవైపు చూసినచో అర్థరాత్రివేళ ఒక గ్రామీణ మహిళ పిల్లలు ఆకలితో ఏడుస్తుండగా చూసి ఉమర్ వంటి గొప్ప వ్యక్తి మనస్సు తల్లడిల్లిపోతుంది. వెంటనే వారు ఒక పిండి సంచిని తమ వీపుపై మోసుకుంటూ, ఒక చేతితో నెయ్యి డబ్బా పట్టుకొని ఆ మహిళ ఇంటికి చేర్చుతారు. పైగా స్వయముగా వంటలు వండి, ఆ పిల్లలకు తినిపించి వారు ప్రశాంతగా నిద్రించే వరకు వారు అక్కడి నుండి తిరిగి వెళ్ళిపోరు.

హజ్రత్ ఉమర్ రజి ఖిలాఫత్ కాలంలో ఒక ముసల్మానుడు తన తలను దించుకొని నడుస్తూ రావడంను హజ్రత్ ఉమర్ చూశారు. బహుశా ఏదైన ఇబ్బంది కల్గి ఉండవచ్చును, మరేదైన కష్టం కల్గి ఉండవచ్చును అందుకే తల దించుకొని వస్తున్నాడు. హజ్రత్ ఉమర్ అతని తలపై ఒక్క మొట్టికాయ వేసి, ఇది ఇస్లాం విజయ కాలం. ఇలాంటి కాలంలో నీవు తలను దించుకొని వస్తున్నావా? అని అడిగారు. అనగా ఇది ఇస్లాం విజయపు కాలం. ఇలాంటి కాలంలో ఏదైన కొంచం ఇబ్బంది కల్గిన, కష్టం కల్గిన దాని కోసం నీ తలను వంచుకొని వస్తున్నావా!, తల దించుకొని వస్తున్నావా!. ఇది మంచి పద్ధతి కాదు. దేవుడు ఇస్లాంకు విజయాలను అందిస్తున్నాడు.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఖాదియాన్ నుండి ప్రస్థానం చేసిన తరువాత అహ్మదీయులను ఉద్దేశించి ఇలా తెలిపారు: ఒక విశ్వాసి తాను ఏమి కోల్పోయాను అని చూసుకోకూడదు. ఒకవేళ ఏదేని నష్టం వాటిల్లినా, దేనినైన కోల్పోయినా ఆ విషయంలో తాను వాటిని గూర్చి పట్టించుకోకూడదు, వాటిని గూర్చి ఆలోచించుకోకూడదు. ఒకవేళ అల్లాహ్ కొరకు, ఇస్లాం అభివృద్ధి కొరకు ఏమైన కోల్పోయినచో, ఏదైన నష్టపోయినచో అందుకు ప్రతిఫలముగా అల్లాహ్ తాలా గొప్పగొప్ప వరములను అనుగ్రహిస్తాడు. కావున తాత్కాలిక నష్టాన్ని గూర్చి అంతగా పట్టించుకోకూడదు.

ఈ ప్రస్తావన ఇక ముందు కూడ కొనసాగుతుంది. ఇప్పుడు నేను కొంత మంది మృతుల విశిష్టతలను గూర్చి ప్రస్తావించెదను. వారిలో మొదటి మృతులు అబ్దుల్ వహీద్ వడాయిచ్ గారు. వీరు సదర్ జమాఅత్ కూడ. జర్మనికి చెందిన వెల్డరిన్ హౌస్ట్‌కు ఖుద్దాముల్ అహ్మదియ్య కు మాజి అధ్యక్షులు, స్విట్‌జర్లాండ్ జాతీయ మాజి సెక్రటరి తర్బియత్‌గా కూడ కొనసాగారు. మే 12వ తేదినా ఎవరెస్ట్ శిఖరాన్ని ఎంతో విజయవంతముగా అధిరోహించి, దానిపై అహ్మదియ్య పతాకమును ఎగరవేశారు. ఆ తరువాత క్రిందికి దిగి వస్తుండగా అనారోగ్యమునకు గురై 41వ సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 25 జూన్ 2021, ( 25 ఎహ్సాన్ 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ- بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

హజ్రత్ ఉమర్ రజియల్లాహు తాలా అన్హు ప్రస్తావన కొనసాగుచున్నది. ఈ క్రమంలోనే నేడు మరికొన్ని విషయాలను ప్రస్తావించెదను. జైద్ బిన్ అస్లం వారి తండ్రిని ఆధారము చేసుకొని ఇలా ఉల్లేఖించారు. ఒకరోజు నేను హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజితో కలసి హర్రా వాఖిమ్ వైపు వెళ్ళాము. హర్రా అనగా నల్లరాళ్ళతో కూడిన నేల. (బంజర్ భూమి) వారు రెండు హర్రాల మధ్య ఉన్న ప్రాంతానికి వెళ్ళారు. మదీనాకు తూర్పు దిశలో ఈ హర్రా వాఖమ్ ఉన్నది. దీనినే హర్రా బనూ ఖురైజా అని కూడ పిలుస్తారు. మరొకటి హర్రాతుల్ వబూరహ్. ఇది మదీనాకు పశ్చిమ దిశలో మూడు మైళ్ళ దూరంలో గలదు. మొత్తానికి మేము అక్కడికి వెళ్ళాము అని వారు తెల్పుచున్నారు. ఈ క్రమంలో మేము సిరార్ అనే ప్రాంతానికి చేరుకునేసరికి, అక్కడ ఒక చోట మంట కనిపించినది. ఈ సిరార్ కూడ కూడ మదీనా నుండి మూడు మైళ్ళ దూరంలో ఉన్నది. ఆ వెలుగును చూసి హజ్రత్ ఉమర్ రజి నాతో ఓ అస్లం! బహుశా వారు బాటసారులై ఉండవచ్చును. రాత్రివేళ అయినందున, చలి అధికముగా ఉన్నందున వారు ఇక్కడ బసచేసి ఉండవచ్చును. నాతో రమ్ము అని పిలువగా, నేను కూడ వారితో కలసి వేగంగా అటువైపు వెళ్ళాము. వారి సమీపంనకు చేరుకోని చూడగా, అక్కడ ఒక మహిళతో పాటు కొందరు పిల్లలు ఉన్నారు. ఒక గిన్నే పొయ్యిపై ఉన్నది. ఆ పిల్లలు ఆకలి వలన ఎక్కి ఎక్కి ఏడుస్తున్నారు. హజ్రత్ ఉమర్ రజి వారికి ఓ వెలుగు వారలారా! అస్సలాము అలైకుం అని తెలిపారు. ఉమర్ రజి వారిని మంటను పెట్టిన వారలారా అనడానికి ఇష్టపడలేదు. అందుకే వెలుగును వెలిగిస్తున్న వారలారా! అని అన్నారు. అందుకు ఆ మహిళ వ అలైకుం అస్సలాం అని సమాధానం ఇచ్చింది. అప్పుడు నేను మీ సమీపంనకు రావచ్చునా? అని ఉమర్ రజి అడుగగా, అందుకు ఆ మహిళ మంచికైతే రండి, లేనిచో అక్కడి నుండే వెళ్ళిపోండి అని సమాధానం ఇచ్చినది. అందుకు వారు రజి ఆ మహిళ సమీపంనకు వెళ్ళారు. మీరు ఇక్కడ ఎందుకు ఉన్నారు? అని అడిగారు. అందుకు ఆ మహిళ తీవ్ర చలి మరియు ఆకలి వలన మేము ఇక్కడే ఉండిపోయాము అని సమాధానం ఇచ్చింది. మరి ఈ పిల్లలు ఎందకు ఏడుస్తున్నారు? అని మరల ప్రశ్నించగా, ఆకలి వలన అని ఆ మహిళ సమాధానం ఇచ్చింది. మరి ఆ గిన్నేలో ఏమి ఉన్నది? అని మరల ఉమర్ రజి ప్రశ్నించగా, అందులో కేవలం నీళ్ళు మాత్రమే ఉన్నవి, ఆ

గిన్నేలో అన్నం వండుచున్నాను అని ఆశకల్పించి పిల్లలను పడుకోబెట్టాలని చూస్తున్నాను, అల్లాహ్ మా మరియు ఉమర్ రజి అనగా హజ్రత్ ఉమరల మధ్య తీర్మాణం చేస్తాడు అని సమాధానం ఇచ్చింది. అందుకు వారు రజి ఓ మహిళా! దేవుడు నిన్ను కరుణించుగాకా! మీ పరిస్థితి ఉమర్ రజికు ఎలా తెలుస్తుంది? అని అడిగారు. అందుకు ఆ మహిళ వారు అనగా హజ్రత్ ఉమర్ రజి మా పర్యవేక్షకుడు. కాని మా విషయంలో అశ్రద్ధను చూపుతున్నారు అని సమాధానం ఇచ్చింది. హజ్రత్ ఉమర్ రజికు తోడుగా ఉన్నటు వంటి అస్లం ఇలా తెలిపారు: హజ్రత్ ఉమర్ రజి వెంటనే వారి వద్ద నుండి నా వద్దకు వచ్చి, నాతో రమ్ము అని అన్నారు. అలా మేము వేగంగా నడుస్తూ దారుల్ దఖీఖ్‌కు చేరుకున్నాము. హజ్రత్ ఉమర్ రజి తమ ఖిలాఫత్ కాలంలో ఒక భవనాన్ని నిర్మించి అందులో పిండి, సత్తూ, ఖర్జూర పండ్లు, కిష్మిష్‌లు నిలువ చేసి ఉంచేవారు. ఆ భవనానికే దారే దఖీఖ్ అని నామకరణం చేశారు. వాటితో పాటు ఒక బాటసారికి కావలసిన అత్యవసర సామాగ్రిని కూడ ఆ భవనంలో నిలువ చేసేవారు. హజ్రత్ ఉమర్ రజితమ ఖిలాఫత్ కాలంలో మక్కా మరియు మదీనాల మార్గంలో బాటసారుల కొరకు కొన్ని సత్రాలను కట్టించారు. మొత్తానికి వారు అక్కడి నుండి ఒక సంచిలో కొంత పిండిని, నెయ్యి డబ్బాను తీసుకొని, దానిని భుజంపైకి ఎత్తమని అడిగారు. అందుకు అస్లం మీ బదులుగా నేను ఎత్తుకుంటాను అని అన్నాడు. అలా హజ్రత్ ఉమర్ రజి నా భుజంపైకి ఎత్తు అని రెండు మూడు సార్లు అడుగగా ప్రతిసారి అస్లం మీ బదులుగా నేను ఎత్తుకుంటాను అని సమాధానం ఇచ్చాడు. చివరికి హజ్రత్ ఉమర్ రజి ఇలా అన్నారు. నీకు మంచి కలుగుగాకా!, నీవు ప్రళయ దినమున నా భారాన్ని మోయగలవా? అని ప్రశ్నించారు. అప్పుడు అస్లం ఆ సంచిని ఉమర్ రజి భుజంపైకి ఎత్తినారు. అలా వారు రజి ఆ సంచిని తమ భుజంపై, వీపుపై మోసుకుంటూ వేగంగా నడుచుకుంటూ వెళ్ళుచున్నారు. నేను కూడ వారితో పాటు వేగంగా నడుచుకుంటూ వెళ్ళాను. అలా మేము ఆ మహిళ వద్దకు చేరుకున్నాము. వారు రజి ఆ సంచిని ఆమే వద్ద దించారు. అందులో నుండి పిండినితీసి ఆ మహిళకు ఇస్తూ నీవు దీనిని నెమ్మది నెమ్మదిగా ఆ గిన్నేలో పోస్తూ ఉండుము. నేను మీ కొరకు ఆ పిండిని మరుగుచున్న నీటిలో కలుపుతాను అని అన్నారు. హజ్రత్ ఉమర్ రజి ఆ మహిళతో నీవు నెమ్మదిగా పిండిని పోస్తూ ఉండుము, నేను మీ కోసం హరీరాను తయారు చేస్తాను అని అన్నారు అని మరొక కథనములో గలదు. ఆ తరువాత వారు ఆ గిన్నే క్రింద మంట పెట్టడం కోసం కట్టెలను సరి చేసి నోటితో ఊదడం ప్రారంభించారు. మరల కథకుడైన అస్లం ఇలా తెలిపారు: హజ్రత్ ఉమర్ రజి చాలా మందమైన, పొడవైన గడ్డాన్ని కల్గిఉండేవారు. వారు రజి పొయ్యిని ఊదుతుండగా పొగ వారి గడ్డంలో నుండి బయటికి వెళ్ళడంను నేను చూశాను. అనగా పొగ వారి ముఖంపైకి, వారి గడ్డంలో నుండి బయటికి వచ్చేది. మొత్తానికి వంట సిద్దమైనది. ఉమర్ రజి ఆ గిన్నేను క్రిందికి దించారు. ఆపై ఒక పళ్ళెము ఉన్నచో తీసుకొనిరా అని అన్నారు. అందుకు ఆ మహిళ ఒక పళ్ళెమును తీసుకొని వెళ్ళగా, వారు రజి అందులో ఆ భోజనాన్ని వేసి నేను దీనిని చల్లార్చుతాను, నీవు పిల్లలకు తినిపించుము అని అన్నారు. అనగా మరొక పళ్ళెములో గాని లేదా ఆ పళ్ళెములోనే బాగా వెడల్పు చేసినచో త్వరగా చల్లారు తుందని తెలిపారు. అలా వారు పూర్తిగా చల్లారిపోయే వరకు చేస్తూనే ఉన్నారు. అలా ఆ పిల్లలు కడుపు నిండా తిన్నారు. మిగిలిన భోజనాన్ని కూడ వారు రజి వారి కోసం అక్కడే వదిలివేశారు. మరల అస్లం ఇలా అన్నారు. అయినా కూడ ఉమర్ రజి అక్కడే నిలబడి ఉన్నారు. నేను కూడ వారితోనే నిలబడి ఉన్నాను. అప్పుడు ఆ మహిళ అల్లాహ్ తాలా మీకు ప్రతిఫలమును ఇచ్చును గాకా!, అమీరుల్ మోమినీన్ కంటే మీరు ఈ ప్రతిఫలానికి ఎక్కువ అర్హులు అని పలికారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి మంచిని గూర్చి మాట్లాడుము. నీవు అమీరుల్ మోమినీన్ వద్దకు చేరుకున్నప్పుడు మీరు నన్ను కూడ అక్కడ చూస్తారు ఇన్షాఅల్లాహ్ అని పలికారు. మరల కథకుడు ఇలా తెలిపారు. హజ్రత్ ఉమర్ రజి వారి వద్ద నుండి ఒక ప్రక్కకు వచ్చారు. మరల అస్లం ఇలా తెలిపారు: ఆపై ఆ మహిళ వైపు ముఖము త్రిప్పి కూర్చున్నారు. ఇంకా మనం చేయవలసిన పని ఏమైన మిగిలి ఉన్నదా? అని నేను ఉమర్ రజి ను అడుగగా, వారు నాకు ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. అప్పుడు నేను పిల్లల వైపు చూడగా, వారు ఆడుకుంటున్నారు, నవ్వుకుంటున్నారు. ఆ తరువాత కొంత సమయానికి ఆ పిల్లలు ఎంతో ప్రశాంతముగా పడుకున్నారు. అప్పుడు హజ్రత్ ఉమర్ రజి దేవునికి కృతజ్ఞతలు తెల్పుచూ అక్కడి నుండి లేచి నిలబడ్డారు. ఆపై నన్ను చూస్తూ ఇలా అన్నారు: పిల్లలు ఆకలి వలన ఏడుస్తూన్నారు, మేల్కొని ఉన్నారు. కావున వారు ప్రశాంతముగా నిద్రించనంత వరకు నేను ఇక్కడి నుండి వెళ్ళకూడదని భావించాను. ఇప్పుడు వారు ప్రశాంతముగా నిద్రిస్తున్నారు. (తారీఖే తబ్రీ లి ఇబ్నే జరీర్, సంపుటి 2, పుట 567-568,..... దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 1987)(ఫ్రాంగ్ సీరత్ పుట 101,102,172. జవాహిర్ అకాడమి పబ్లికేషన్స్ ఉర్దూ బాజార్ కరాచి 2003) (సయ్యదినా ఉమర్ బిన్ ఖత్తాబ్ షఖ్సియత్ అవుర్ కారునామే పుట 442, మక్తబల్ ఫుర్ఖాన్ ట్రస్ట్, ఖాన్ ఘడ్, జిల్లా ముజఫర్ ఘడ్, పాకిస్తాన్ )( లిసానుల్ అరబ్ హర్ పద భావజాలం).

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఈ ఘటనను ఈ విధముగా పేర్కొన్నారు: వారు ఇలా వ్రాసారు. మానవుడు సమకూర్చుకోలేని నిత్యవసర సామాగ్రిని ఏర్పాటు చేయడం ఇస్లామీయ ప్రభుత్వ కనీస బాధ్యత. ఇస్లామీయ ప్రభుత్వాల ప్రథమ కర్తవ్యమనబడుతుంది. ఈ క్రమంలో హజ్రత్ ఉమర్ రజి గారి ఒక ఘటన ఎంతో ప్రభావితముగా, మనస్సును చలింపజేయునట్లుగా మనకు కనిపిస్తుంది. అనగా వాస్తవాన్ని బహిర్గతం చేస్తుంది. ఒకసారి ఇస్లామీయ రెండవ ఖలీఫాగారైన హజ్రత్ ఉమర్ రజి మదీనాకు చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి ప్రాంతాలలో ముస్లిం ప్రజలకు ఏమైన ఇబ్బందులు ఉన్నాయా? లేదా? అని తెలుసుకోవడం కోసం మదీనా నుండి మూడు మైళ్ళ దూరంలో ఉన్నటు వంటి మరారా అనే గ్రామానికి గస్తి నిర్వహించడం కోసం వెళ్ళారు. మన పరిశోధకులు ఆ గ్రామము పేరు మరారా కాదు, సిరారా అని తెలిపారు. బహుశా పొందుపర్చు క్రమంలో సిరారాకు బదులుగా మరారా అని లిఖించ వచ్చును. మొత్తానికి వీరు రజి అక్కడికి చేరుకునేసరికి ఒకవైపు ఏడుస్తున్న అరుపులు వినిపించాయి. అటువైపు వెళ్ళి చూడగా, ఒక మహిళ ఏదో వంటకం చేస్తుంది, మరోవైపు ఇద్దరు ముగ్గురు పిల్లలు ఏడుస్తూ కనిపించారు. ఏమి జరిగింది? అని ఆ మహిళను అడిగితెలుసుకోగా, ఆ మహిళ రెండు మూడు పూటల నుండి పిల్లలకు తినడానికి ఏమి లేదు, అందుకే వారు ఆకలితో అలమటిస్తున్నారు, నేను వారిని బుజ్జగించడం కోసం ఒక గిన్నెలో నీళ్ళుపోసి, పొయ్యి మీద పెట్టాను, దానిని చూచి అయినా పిల్లలు పడుకుంటారని ఆలోచించాను అని సమాధానం ఇచ్చింది. హజ్రత్ ఉమర్ రజి ఆ మహిళ మాటలు విని వెంటనే మదీనా వైపు వెళ్ళి, కొంత పిండిని, నెయ్యిని, మాంసంను, ఖర్జూర పండ్లను ఒక బస్తాలో వేసుకొని ఆ బస్తాను తన వీపుపైకి ఎత్తమని తన సేవకుడినికి ఆదేశించగా, అతడు వినయంతో హుజూర్ నేను ఉన్నాను కదా! ఆ బస్తాను నేను మోసుకొని వస్తాను అని సమాధానం ఇచ్చాడు. అందుకు హజ్రత్ ఉమర్ నీవు చెప్పునది సరే, కాని ప్రళయ దినమున నా భారాన్ని నీవు మోయగలవా? అని ప్రశ్నించారు. అనగా నిత్యవసర సరుకులను సమకూర్చడం నా కర్తవ్యం. ఆ కర్తవ్య నిర్వాహణలో లోపం జరిగింది. కావున అందుకు ప్రయాశ్చిత్తంగా నేను ఆ బస్తాను మోసుకుంటే వెళ్ళి వారి ఇంట్లో అప్పగించాలి. ఈ క్రమంలో హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ ఇలా తెలిపారు: పించన్‌లు ఇచ్చు నట్టి పథకము ద్వారా ఇక్కడ మీరు వారిని సోమరిపోతులుగా మారుస్తున్నారని భావించకూడదు. అవసరం ఉన్నవారికి పించన్‌లు ఇవ్వాలి. ఈ క్రమంలోనే మరల వారు ఇలా వ్రాసారు: పేదల అవసరాలను తీర్చాలని ఆదేశిస్తున్న ఇస్లాం ధర్మము నేను ముందుగా తెల్పినట్లుగా సోమరితనాన్ని, బద్దకాన్ని కూడ దూరం చేస్తుంది. ప్రజలు సోమరిపోతులు కావాలని, బద్దకస్తులు కావాలని గాని వారికి పించన్‌లు ఇవ్వడం లేదు. ప్రజలు పనులను వీడి, ఇంట్లో కూర్చోవాలనే ఉద్దేశంతో పించన్‌లు ఇవ్వడం జరుగదు. కేవలం తప్పని పరిస్థితులలో చిక్కుకున్న వారికి మాత్రమే పించన్‌లు ఇవ్వడం జరుగుతుంది. అంతేగాని యాచించడాన్ని ఇస్లాం కఠినముగా ఖండిస్తుంది. హజ్రత్ ఉమర్ రజి యాచకులు యాచించకుండా కూడ చాలా కఠినమైన చర్యలు తీసుకునేవారు. ఆకలితో ఉన్నవారికి అన్నం తినిపించడం, యాచకులు

వచ్చినచో వారికి ఎంతో కొంత ఇవ్వడం ఒక్కటే కాదు, ఒకవేళ యాచకులలో ఎవరైన ఆరోగ్యముతో ఉన్నచో వారిపై కఠిన చర్యలు కూడ తీసుకునేవారు. ఒకసారి హజ్రత్ ఉమర్ రజి ఒక యాచకుడిని చూశారు, అతని జోలి పిండితో నిండి యున్నది. అతని జోలి నిండా పిండి ఉన్నప్పటికి అతడు యాచిస్తూనే ఉన్నాడు. వారు అతని నుండి పిండిని తీసుకొని ఒంటెల ముందు పారబోసారు. అతని జోలిని ఖాళి చేసి ఇప్పుడు యాచించుము అని అన్నారు. అలా వారు యాచకులను కూడ ఏదో ఒక పని చేసుకొని జీవించమని ఒత్తిడి చేసేవారని నిర్ధారణ అవుతుంది.(అహ్మదియ్యత్ అనగా హఖీఖి ఇస్లాం, అన్వారుల్ ఉలూమ్ సంపుటి 8, పుట 296-297).

అనగా నీవు ఆరోగ్యముగా ఉన్నావు, నీవు ఎందుకు యాచిస్తున్నావు. కష్టపడి పని చేయుము, సంతృప్తిగా జీవించుము అని అనేవారు. ఇకపై యాచించినచో మరల నీతో ఈ విధముగా వ్యవహరించబడుతుందని అనగా నీ నుండి తీసుకొని జంతువుల ముందు వేస్తాను అని గుణపాఠం నేర్పేవారు. యాచకులలో అనేకులు హజ్రత్ ఉమర్ ఏ విధముగా అందరిని మంచిగా చూసుకునేవాడో చూడండి అని ఉదాహరణలు ఇస్తుంటారు. కాని యాచించడాన్ని ఇస్లాం ఎంత కఠినముగా ఖండిస్తుందో ఆ విషయాన్ని మాత్రం పరిగణలోకి తీసుకోరు. ఈ విషయంలో కూడ హజ్రత్ ఉమర్ మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గార్ల ఆదర్శములు మన ముందు ఉన్నాయి. హజ్రత్ ఉమర్ ఆ ఆదర్శాలను కొనసాగించారు. కాని వీరు మాత్రం వాటిని చూడరు.

మరల ఇదే ఘటనను మరొక చోట ప్రస్తావించుచూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు: హజ్రత్ ఉమర్‌ను చూడండి. వారి వైభవం, అధికారంను చూసి ఒకవైపు ప్రపంచంలో ఉన్నటు వంటి పెద్ద పెద్ద చక్రవర్తులే భయపడుతుండేవారు. ఈరాన్ మరియు ఈజిప్ట్‌లను పాలిస్తున్న ఆనాటి గొప్పగొప్ప రాజ్యాలే వణికిపోతుండేవి. కాని మరోవైపు చూసినచో అర్ధరాత్రివేళ ఒక గ్రామీణ మహిళ పిల్లలు ఆకలితో ఏడుస్తుండగా చూసి ఉమర్ వంటి గొప్ప వ్యక్తి మనస్సు తల్లడిల్లిపోతుంది. వెంటనే వారు ఒక పిండి సంచిని తమ వీపుపై మోసుకుంటూ, ఒక చేతితో నెయ్యి డబ్బా పట్టుకొని ఆ మహిళ ఇంటికి చేర్చుతారు. పైగా స్వయముగా వంటలు వండి, ఆ పిల్లలకు తినిపించి వారు ప్రశాంతగా నిద్రించే వరకు వారు అక్కడి నుండి తిరిగి వెళ్ళిపోరు.

మరల హజ్రత్ ఉమర్ స్వతంత్ర బానిస అస్లం ఇలా తెల్పుచున్నారు: వీరిని గూర్చి ఇంతకు ముందే ప్రస్తావించడం జరిగింది. మదీనాకు ఒక వ్యాపార బృందం వచ్చినది. వారందరు పండుగ నమాజ్ సల్పేచోట బస చేశారు. హజ్రత్ ఉమర్ హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్‌ను ఈ రాత్రి మనం ఇద్దరం ఆ బృందానికి కాపాల కాయడానికి సిద్ధముగా ఉన్నారా? అని అడిగారు. అందుకు వారు సిద్ధముగా ఉన్నాను అని సమాధానం ఇచ్చారు. కావున వారు ఇరువురు రాత్రివేళ యంతయు వారికి కాపాలాగా ఉంటూ ప్రార్ధనలు చేస్తూ గడిపారు. ఆ క్రమంలోనే హజ్రత్ ఉమర్ ఒక పిల్లవాడి ఏడుపు విని అటువైపుగా వెళ్ళారు. బాలుని తల్లితో దేవుని పట్ల భయాన్ని కల్గియుండుము, ఆ బాలుడిని మంచిగా చూసుకొనుము అని నచ్చజెప్పారు. ఆ తరువాత వారు తిరిగి వచ్చారు. అనగా వారు కాపాల కోసం ఎక్కడైతే కూర్చొని ఉన్నారో ఆ ప్రాంతానికి తిరిగి వచ్చి కూర్చున్నారు. కాని కొద్ది సేపటికే మరల ఏడుపు వినిపించింది. మరల వారు ఆ బాలుని తల్లి వద్దకు వెళ్ళి ముందు చెప్పినట్లుగానే నచ్చజెప్పారు. మరల ఆదే విధముగా తమ చోటుకు వచ్చి కూర్చున్నారు. అర్ధ రాత్రివేళ కూడ ఆ బాలుడి ఏడుపులు వినబడడంతో మరల వారు రజి ఆ బాలుని తల్లి వద్దకు వెళ్ళి నీకు మంచి కల్గుగాకా! నీ బాలుని విషయంలో నీవు ఎందుకు ఇంత నిర్లక్ష్యముగా ఉన్నావు?, నీ బాలుడు రాత్రియంతయు ఏడుస్తూనే ఆవేదనతో ఉన్నాడు ఏమైంది? అని అడిగారు. అందుకు ఆ మహిళ ఓ దేవుని దాసుడా! నేను ఈ బాలునికి పాలు మాన్పించి, ఇతర అహారంను అలవాటు చేయడానికి ప్రయత్నిస్తున్నాను. కాని ఈ బాలుడు వినడం లేదు అని సమాధానం ఇచ్చింది. అందుకు వారు అలా ఎందుకు చేస్తున్నావు? అని అడిగారు. అప్పుడు ఆ మహిళ పాలు త్రాగడం మానివేసిన పిల్లలకే హజ్రత్ ఉమర్ పోషక ఖర్చులను చెల్లిస్తున్నారు అని సమాధానం ఇచ్చింది. అందుకు వారు ఈ బాలునికి ఎంత వయస్సు? అని అడిగారు. అందుకు ఆ మహిళ ఇన్ని సంవత్సారల ఇన్ని నెలలు అని సమాధానం ఇచ్చింది. అప్పుడు హజ్రత్ ఉమర్ దేవుడు నీకు మేలు చేయునుగాకా!, పాలు మాన్పించడంలో తొందర పడకుము అని నచ్చజెప్పారు. ఆ తరువాత ఉదయం ఫజర్ నమాజ్ చదువించారు, కాని వారు నమాజ్‌ను ఏడుస్తూ చదువించడం వలన ఖుర్ఆన్ సూక్తులు సరిగా వినిపించలేదు. హజ్రత్ ఉమర్ తనలో తానే ఓ ఉమర్ ! నీవు ఎంత చెడ్డవాడివి, నీవు ఎంత మంది ముసల్మాను పిల్లలను చంపివేశావో కదా! అని అనుకున్నారు. ఆ తరువాత వారు చాటింపు వేసేవారిని పిలిపించి, తల్లులు పిల్లలకు పాలు మానిపించడంలో తొందర పడకండి, ఇస్లాంలో జన్మించిన ప్రతి ఒక్కరికి పోషణ ఖర్చులు చెల్లించబడును అని చాటింపు వేయమని ఆదేశించారు. హజ్రత్ ఉమర్ ఈ ఆదేశాన్ని అన్ని దేశాలకు పంపిచారు.

ఈ ఘటనను హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్‌హు తమదైన శైలిలో ఈ విధముగా వివరించారు. హజ్రత్ ఉమర్ తమ ప్రారంభ ఖిలాఫత్ కాలంలో పాలు త్రాగే పిల్లలకు పోషణ ఖర్చులు ఇచ్చేపథకాన్ని ప్రారంభించలేదు. కాని తరువాత కాలంలో వారి ఖర్చులను కూడ హక్కుగా భావించి ఈ పథకాన్ని ప్రారంభించారు. పైగా వారి హక్కు కూడ వారి తల్లులకు లభిస్తుందని ఆదేశాలు జారి చేశారు. ముందుగా పసిపిల్లల బాధ్యత వారి తల్లిదండ్రులదే గాని, ప్రజలది కాదని, వారు అప్పుడే సమాజ సభ్యులలో పరిగణించబడరని, వారి కోసం బైతుల్ మాల్ ప్రజాధనం నుండి ఖర్చు చేయకూడదని భావించారు. కాని తరువాత కాలంలో ఒకసారి హజ్రత్ ఉమర్ గస్తి కోసం నగరం నుండి బయటికి వెళ్ళారు. నగరానికి చివరిలో ఒక గ్రామీణ బృందం బసచేశారు. ఆ సమయంలో ఒక గుడారం నుండి ఒక బాలుడు ఏడుస్తున్న శబ్దం వినిపించింది. ఆ శబ్దాన్ని హజ్రత్ ఉమర్ విన్నారు. తల్లి జోకొడుతూ నిద్రపుచ్చుటకు ప్రయత్నిస్తున్నది. చాలా సేపటి వరకు జోకొట్టిన ఆ బాలుడు నిద్రపోనందున ఆ తల్లి ఒక దెబ్బ కొట్టి ఉమర్ ప్రాణం కొరకు ఏడువు అని అన్నది. హజ్రత్ ఉమర్ ఆ విషయంలో నాకు ఏమి సంబంధం ఉన్నది అని అనుకున్నారు. ఆ తరువాత హజ్రత్ ఉమర్ ఆమే గుడారంలోకి ప్రవేశించుటకు అనుమతి తీసుకున్నారు. లోనికి ప్రవేశించి ఓ తల్లి ! ఏమైనది? అని అడిగారు. ఆమే హజ్రత్ ఉమర్‌ను చూడలేదు కావున ఒక్కసారిగా ఇలా అన్నది. ఏమున్నది!, ఉమర్ అందరి కోసం జీవనభృతిని నిర్ణయించారు. కాని పాలు త్రాగే పిల్లలకు నిర్ణయించలేదు. పాలు త్రాగే పిల్లలకు కూడ ఆహారం అవసరం ఉంటుందనే విషయం ఉమర్‌కు తెలియదు కదా? అంది. నాకు పాలు సరిగా రావడం లేదు. అందుకే నేను పాలు మానిపించాను. ఇకనైన జీవనభృతి ఈ బాలుడిని లభిస్తుందని ఆశిస్తున్నాను. హజ్రత్ ఉమర్ వెంటనే మదీనాకు తిరిగి వచ్చారు. బంధాగారంలో ఉన్నటు వంటి పండి సంచిని వీపున వేసుకొని ముందుకు నడవసాగారు. బంధాగారానికి కాపాల ఉన్నటు వంటి వ్యక్తి నేను మోసుకొని వస్తాను అని విన్నవించుకోగా, హజ్రత్ ఉమర్ అతనితో వదిలిపెట్టుము, నేనే స్వయముగా మోసుకొనివెళుతాను. ప్రళయ దినమున నాకు కొరడా దెబ్బలు కొట్టుచున్నప్పుడు నీవు నాకు బదులుగా దెబ్బలు తినగలవా? బహుశా నా ఈ అనాలోచితం వలన ఎంత మంది పిల్లలు మృతి చెంది ఉంటారో అని సమాధానం ఇచ్చారు. ఆ తరువాత హజ్రత్ పాలు త్రాగు పిల్లలకు కూడ జీవనభృతిని ప్రకటించారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు:

హదీస్‌లలో అమ్మార్ బిన్ ఖజీమా ఇలా ఉల్లేఖించారు: హజ్రత్ ఉమర్ నా తండ్రితో, నీ భూమిలో చెట్లను నాటకుండా ఎవరు అడ్డుకున్నారు? అని అడుగారు. వారు తమ తోటలో చెట్టు నాటడం లేదు, తోటను పెంచుకోవడం లేదు. ఎండిపోయిన చెట్ల స్థానంలో నూతన చెట్లను నాటడం లేదు. అందుకు నా తండ్రి నేను వృదాప్యంకు చేరుకున్నాను. రేపు మాపో చనిపోతాను. అవి నాకు ఎలాంటి ప్రయోజనాన్ని కల్పిస్తాయి? అని సమాధానం ఇచ్చారు. అప్పుడు నా తండ్రితో హజ్రత్ ఉమర్ ఇలా అన్నారు: నీవు తప్పకుండా చెట్లను నాటాలి. ఇది కారణం కాదు. నీవు తప్పకుండా చెట్లను నాటవలసిందే. ఆ తరువాత స్వయముగా హజ్రత్ ఉమర్ నా తండ్రితో కలసి మా తోటలో చెట్లను నాటడంను నేను చూశాను.

హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాం ఈ ఘటనను సోమరితనం మరియు బద్ధకంను దూరం చేయడం కోసం కథనముగా ఉదాహరణగా వినిపించేవారు. పూర్వీకులు నాటిన చెట్ల ఫలములను మీరు తింటున్నారు. వారు మీ కోసం నాటినారు. కావున మీరు కూడ రాబోవు తరాల వారి కోసం చెట్లను నాటాలి.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు: హజ్రత్ ఉమర్ రజి రాత్రివేళ గస్తి నిర్వహించేవారు. ఒకరాత్రి నగరంలో గస్తి నిర్వహిస్తుండగా ఒక మహిళ ప్రేమ కవితలను చదువు ఉండగా విన్నారు. మరుసటి రోజు వాస్తవాన్ని తెలుసుకోగా, ఆ మహిళ భర్త చాలా కాలం నుండి బయట ఉంటున్నట్లుగా తెలిసింది. సైన్యంలో చేరినందున చాలా రోజులుగా ఇంటి నుండి బయటే ఉన్నాడు. ఆ తరువాత నుండి వారు ఏ సైనికుడైన నాలుగు నెలల కంటే ఎక్కువ రోజులు ఇంటి నుండి బయట ఉండకూడదని ఆదేశాలు జారి చేశారు. ఒకవేళ ఏ సైనికుడైన చాలా కాలం పాటు బయటనే ఉండాలని కోరుకున్నచో తన భార్యను కూడ తోడుగా తీసుకవెళ్ళాలని, లేనిచో నాలుగు నెలల కంటే ఎక్కువ రోజులు బయట ఉండకూడదని, సైన్యాధికారి అతనిని బలవంతముగానైన ఇంటికి పంపించాలని ఆదేశాలు జారి చేశారు. ఈ కథనము యొక్క వివరణ మరొక చోట ఈ విధముగా గలదు: హజ్రత్ ఉమర్ ఆ మహిళను నీవు ఏదైన చెడు మార్గను ఎంచుకోవాలని చూస్తున్నావా? అని ఆ ప్రేమ కవితలు చదువుచున్న మహిళను అడిగారు. అందుకు ఆ మహిళ దేవుని అభయం!. అని సమాధానం ఇచ్చింది. అప్పుడు హజ్రత్ ఉమర్ రజి అలా అయినచో నిన్ను నీవు అదుపులో పెట్టుకొనుము, ఇప్పుడే నేను అతని వైపు అనగా నీ భర్తవైపు లేఖ వ్రాసి పంపుచున్నాను అని ఆ మహిళకు నచ్చజెప్పారు. మొత్తానికి హజ్రత్ ఉమరన ఒక రాయబారి ద్వారా లేఖను పంపి అతనిని ఇంటికి పిలిపించారు. ఆ తరువాత వారు ఇంకా అన్వేషణలు జరిపించిన తరువాత నాలుగు నెలల కంటే ఎక్కువ రోజులు ఎవరు కూడ తమ ఇంటిని విడిచి ఉండకూడదని, ఒకవేళ అలా ఉండవలసి వచ్చినచో తమ భార్యను తోడుగా తీసుకవెళ్ళాలి అని ఆదేశాలు జారి చేశారు.

అస్లం మరల ఇలా తెలిపారు: ఇతడు హజ్రత్ ఉమర్ స్వతంత్ర బానిస. ఒక రాత్రి నేను హజ్రత్ ఉమర్ ఇరువురం కలసి మదీనా చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి ప్రాంతాలకు వెళ్ళాము. మాకు ఒక గుడారం కనిపించినది. మేము ఆ గుడారం వైపు వెళ్ళాలని ఆలోచిస్తుండగానే, ఆ గుడారంలో ఒక మహిళ పురిటి నొప్పులతో బాధపడుతూ ఏడుస్తున్నది. ఆమే ఏడుపులు వినిపించ సాగాయి. హజ్రత్ ఉమర్ ఆమేను గూర్చి తెలుసుకోగా, ఆమే ఒక బాటసారి అని, ఇతర ప్రాంతాలకు చెందినదని, వారి వద్ద ఏమిలేవని తెలిసింది. ఆ విషయం తెలియగానే హజ్రత్ ఉమర్ ఏడ్చారు. ఆపై వెంటనే ఇంటికి చేరుకొని తమ శ్రీమతి హజ్రత్ ఉమ్మే కుల్సూమ్ బిన్త్ అలీతో అల్లాహ్ నీ సమీపంనకు తీసుక వచ్చిన పుణ్యమును పొందాలని కోరుకుంటున్నావా? అని అడిగారు. ఆపై వారు పూర్తి వివరాలు వారికి తెలిపారు. అందుకు వారు రజి తప్పకుండా అని సమాధానం ఇచ్చారు. అప్పుడు హజ్రత్ ఉమర్ తమ వీపుపై పిండిని, నెయ్యిని తీసుకోగా, హజ్రత్ ఉమ్మే కల్సూమ్ రజి ప్రసవానికి కావలసిన సామాగ్రిని తీసుకొని వారి వెంట నడిచారు. హజ్రత్ ఉమ్మే కల్సూమ్ ఆ మహిళ వద్దకు చేరుకొని ప్రసవ ఏర్పాటు చేయసాగగా, హజ్రత్ ఉమర్ ఆ మహిళ భర్తతో పాటు బయట కూర్చొని ఉన్నారు. ఆమే భర్త కూడ అక్కడే ఉన్నాడు, కాని హజ్రత్ ఉమర్‌ను అతడు గుర్తుపట్టలేక పోయాడు. పైగా అతడు వారితో మాట్లాడుతూనే ఉన్నాడు. అంతలోనే ఆ మహిళ కొడుకుకు జన్మనిచ్చినది. హజ్రత్ ఉమ్మే కుల్సూమ్ హజ్రత్ ఉమర్‌తో ఓ అమీరుల్ మోమినీన్! నీ ప్రక్కన ఉన్నటు వంటి వ్యక్తికి కొడుకు పుట్టిన శుభవార్తను అందించండి అని విన్నవించుకున్నారు. అనగా ఆ మహిళ భర్తకు కొడుకు పుట్టిన విషయాన్ని తెలియజేయండి అని తెలిపారు. హజ్రత్ ఉమ్మే కుల్సూమ్ మాటలు విన్న తరువాత ఆ వ్యక్తి తన ప్రక్కన కూర్చున్న వ్యక్తి ఎంత గొప్పవారో తెలిసింది. తన ప్రక్కన కూర్చున వారు ఎవరో అతనికి ముందుగా తెలియదు. కాని తరువాత వారు హజ్రత్ ఉమర్ ను క్షమాపణలు కోరారు. ఆ తరువాత కూడ హజ్రత్ ఉమర్ వారి ఖర్చులకు మరియు అవసరాలకు తగిన సామాగ్రిని నగదును అందించి అక్కడి నుండి తిరిగి మదీనా చేరుకున్నారు.

సయీద్ బిన్ ముసయ్యిబ్ మరియు అబూ సల్మా బిన్ అబ్దుర్రహ్మాన్ ఇలా ఉల్లేఖించారు: దేవుని ప్రమాణం! హజ్రత్ ఉమర్ చేసిన వాగ్దానాన్ని తప్పకుండా పూర్తి చేశారు. కఠినముగా వ్యవహరించవలసిన చోట కఠినముగా వ్యవహరించేవారు, ప్రేమతో వ్యవహరించే చోట ప్రేమతో వ్యవహరించేవారు. వారు యుద్ధం కోసం వెళ్ళిన సైనికుల భార్య పిల్లలకు తండ్రిగా నిలిచేవారు. సైన్యంలో ఉన్న సైనికుల భార్యల వద్దకు వారు వెళ్ళేవారు, వారి గుమ్మాల ముందు నిలబడి సలాంలు తెలిపేవారు. ఆపై మీకు ఏమైన అవసరం ఉన్నదా? లేకా మీకు కావలసిన వస్తువులను ఏమైన తెప్పించు కోవాలను కుంటున్నారా? నేను వాటిని తీసుకవస్తాను అని వారిని అడిగేవారు. కొనుగోలు విషయంలో మిమ్ములను మోసం చేయడం నాకు ఇష్టం ఉండదు అని తెలిపేవారు. అందుకు కొందరు మహిళలు తమ కుమార్తెలను లేదా కుమారులను వారితో పంపేవారు. పిల్లలు లేని మహిళల కొరకు వారే స్వయముగా కొనుగోలు చేసుకొని వచ్చేవారు. రాయబారి వచ్చినప్పుడు ఆయా మహిళలకు సైన్యంలో వారి భర్తలు వ్రాసిన లేఖలను అతని నుండి తీసుకొని స్వయముగా వారే ఆ మహిళలకు ఇచ్చేవారు. పైగా వారితో మీ భర్తలు దైవమార్గంలో పోరాడం కోసం వెళ్ళారు. మీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నగరంలో ఉన్నారు. ఒకవేళ మీకు లేఖలు చదివి వినిపించేవారు ఎవరైనచో ఉన్నచో మంచిది. లేనిచో మీరు గుమ్మం ప్రక్కన నిలబడండి, నేను ఆ లేఖలను చదివి వినిపిస్తాను అని అనేవారు. ఆపై మా రాయబారి ఫలాన ఫలాన రోజులలో ఇక్కడి నుండి బయలు దేరుతాడు. మీరు ఉత్తరాలు వ్రాయండి, నేను మీ నుండి తీసుకొని వారి ద్వారా మీ భర్తలు చేరవేస్తాను అని తెలిపేవారు. ఆ క్రమంలోనే వారు మహిళలందరికి పెన్ను, కాగితం, సిరాలను పంపించేవారు. వారిలో ఎవరైన స్వయముగా లేఖలు వ్రాసినచో వారి నుండి తీసుకునేవారు, లేఖలు వ్రాయలేని వారితో మీరు మీ గుమ్మం వద్దకు రండి, నాతో చెప్పండి నేను వ్రాస్తుంటాను అని అనేవారు. ఆపై ఒక్కొక్కరి గుమ్మం ముందుకు వెళ్ళి వారి భర్తలకు, వారి భార్యల వైపు నుండి లేఖలు వ్రాసేవారు. ఆ లేఖలను వారి భర్తలకు పంపించే వారు.

హజ్రత్ అలీ ఇలా తెలిపేవారు: హజ్రత్ ఉమర్ ఒంటెను కట్టివేసే ఒక త్రాడును చేత పట్టుకొని అబ్తా వైపు వేగంగా వెళ్ళడాన్ని నేను చూశాను. అబ్తా మక్కా మరియు మనాల మధ్యలో ఉన్నటు వంటి ఒక ప్రాంతం పేరు. హజ్రత్ అలీ వారితో ఇలా అన్నారు: ఓ అమీరుల్ మోమినీన్! మీరు ఎక్కడి వెళ్ళుచున్నారు? అని అడిగారు. అందుకు వారు దానధర్మాల కోసం సేకరించిన ఒక ఒంటె పారిపోయింది. నేను దానిని పట్టుకోవడానికి వెళ్ళుచున్నాను అని సమాధానం ఇచ్చారు. మరల హజ్రత్ అలీ ఇలా అన్నారు: అందుకు నేను వారితో మీరు మీ తరువాత వచ్చే ఖలీఫాల కోసం చాలా కష్టమైన మార్గాన్ని ఏర్పాటు చేస్తున్నారు, ఇలాంటి విషయాలను గూర్చి మీరు మాట్లాడుచున్నారా?అని అన్నారు. అందుకు హజ్రత్ ఉమర్ ఓ అబుల్ హసన్! నన్ను దూషించకు. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రవక్త అవతరింప జేసిన దేవుని ప్రమాణం! ఫరాత్ నది తీరాన ఒక మేక పిల్ల చనిపోయినా కూడ అందుకు కూడ ప్రళయ దినమున ఉమర్ సమాధానం చెప్పవలసి ఉంటుంది అని అన్నారు.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు:. హజ్రత్ ఉమర్ రజి ఖిలాఫత్ కాలంలో ఒక ముసల్మానుడు తన తలను దించుకొని నడుస్తూ రావడంను హజ్రత్ ఉమర్ చూశారు. బహుశా ఏదైన ఇబ్బంది కల్గి ఉండవచ్చును, మరేదైన కష్టం కల్గి ఉండవచ్చును అందుకే తల దించుకొని వస్తున్నాడు. హజ్రత్ ఉమర్ అతని తలపై ఒక్క మొట్టికాయ వేసి, ఇది ఇస్లాం విజయ కాలం. ఇలాంటి కాలంలో నీవు తలను దించుకొని వస్తున్నావా? అని అడిగారు. అనగా ఇది ఇస్లాం విజయపు కాలం. ఇలాంటి కాలంలో ఏదైన కొంచం ఇబ్బంది కల్గిన, కష్టం కల్గిన దాని కోసం నీ తలను వంచుకొని వస్తున్నావా!, తల దించుకొని వస్తున్నావా!. ఇది మంచి పద్ధతి కాదు. దేవుడు ఇస్లాంకు విజయాలను అందిస్తున్నాడు. నేడు ఇస్లాంకు అధికారం చేరుకూరుతుంది. ప్రపంచీకులు ఏమి మాట్లాడినా పట్టించుకోవద్దు. ఇస్లాంకు

విజయం లభిస్తుందనే నమ్మకం నీలో ఉన్నట్లైయితే మరి ఈ ఏడుపులు ఎందుకు?, చిన్న చిన్న విషయాలకే అరుపులు ఎందుకు?. ఈ తరుణంలో ఏదేని విషయంలో ఏ ముసల్మానుడికైన ఏ చిన్న ఇబ్బంది గాని, కష్టం గాని కల్గినా కూడ ఏడవకూడదు, బాధపడకూడదు. ఈ విషయాన్ని హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఖాదియాన్ నుండి ప్రస్థానం చేసిన తరువాత అహ్మదీయులను ఉద్దేశించి ఇలా తెలిపారు: ఒక విశ్వాసి తాను ఏమి కోల్పోయాను అని చూసుకోకూడదు. ఒకవేళ ఏదేని నష్టం వాటిల్లినా, దేనినైన కోల్పోయినా ఆ విషయంలో తాను వాటిని గూర్చి పట్టించుకోకూడదు, వాటిని గూర్చి ఆలోచించుకోకూడదు. ఒకవేళ అల్లాహ్ కొరకు, ఇస్లాం అభివృద్ధి కొరకు ఏమైన కోల్పోయినచో, ఏదైన నష్టపోయినచో అందుకు ప్రతిఫలముగా అల్లాహ్ తాలా గొప్పగొప్ప వరములను అనుగ్రహిస్తాడు. కావున తాత్కాలిక నష్టాన్ని గూర్చి అంతగా పట్టించుకోకూడదు.

అదే విధముగా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ హజ్రత్ ఉమర్ రజి గారి ఒక ప్రముఖ కథనాన్ని ఈ విధముగా తెలిపారు: దాని ఫలితాన్ని గూర్చి కూడ వారు ఇలా వ్రాసారు: హజ్రత్ ఉమర్‌కు బాధలను భరించవలసి వచ్చింది, కాని వారు ఆ బాధలను లెక్కచేయలేదు. పైగా ఇస్లామీయ ప్రపంచంలో స్థిరముగా ఉండునట్టి సమాన హక్కులను నెలకొలిపారు. ఆ ఘటన ఈ విధముగా గలదు: జబిలా ఇబ్నే అయిహామ్ క్రైస్తవ ధర్మానికి చెందిన ఒక గొప్ప తెగకు నాయకులు. ముసల్మానులు సిరియాపై దాడులు చేసినప్పుడు ఇతడు తన తెగవారందరితో కలిసి ఇస్లాంను స్వీకరించాడు. ఆ తరువాత హజ్ యాత్రకోసం వెళ్ళాడు. హజ్ యాత్రలో ఒకచోట చాలా రద్దీ ఉన్నది. అనుకోకుండా ఒక ముసల్మానుడి పాదము అతడి పాదముపై పడింది. మరికొన్ని కథనాలలో ఆ ముసల్మానుడి పాదము అతడి పొడుగాటి చొక్క అంచుపై పడిందని గలదు. జబిలా తనకు తాను ఒక గొప్ప రాజుగా భావించుకునేవాడు. పైగా 60వేల మంది అతను చెప్పినట్లుగా వింటారు అనే ఆలోచనలు కల్గియున్నాడు. కొన్ని చారిత్రాత్మక గ్రంథాలలో అతడి సైనికుల సంఖ్యయే 60వేల మంది అని పేర్కొన్నారు. మొత్తానికి ఒక అర్థనగ్న ముసల్మాను వ్యక్తి పాదము అతని పాదముపై పడడం వలన కోపంతో రగిలిపోయి ఆ ముసల్మానుడిని గట్టిగా చెప్పదెబ్బ కొంటాడు. ఆపై నీవు నన్ను అవమానిస్తావా?, నేను ఎవరో నీకు తెలియదా?, గౌరవార్థం నీవు నా కోసం తప్పుకోవలసింది, నీవు అగౌరవంతో నా పాదముపై నీ పాదాన్ని మోపావు అని అరిచాడు. చెంపదెబ్బ తిన్న ముసల్మానుడు మౌనంగానే ఉండిపోయారు, కాని ప్రక్కన ఉన్నటు వంటి మరో ముసల్మానుడు జబిల్లాతో నీవు ఏ మతాన్ని స్వీకరించావో నీకు తెలియదా?, అది ఇస్లాం. ఇస్లాంలో గొప్పవారు, తక్కువ వారు అనే తారతమ్యాలే ఉండవు. ప్రత్యేకించి నీవు ప్రదక్షణలు చేస్తున్న ఈ ఖాన కాబా గృహంలో ధనవంతులు, పేదవారు అనే వ్యత్యాసం ఉండదు అని గట్టిగా నచ్చజెప్పాడు. కాని జబిల్లా మాత్రం అయితే నాకేంటి?, నేను ఇలాంటివాటిని లెక్కచేయను అని అన్నాడు. అందుకు ఆ ముసల్మానుడు ఒకవేళ నీ గురించి హజ్రత్ ఉమర్ సన్నిధిలో ఫిర్యాదు చేసినచో అందుకు తప్పకుండా మూల్యం చెల్లించవలసి వస్తుంది అని హెచ్చరించాడు. జబిల్లా బిన్ అయిహమ్ ఈ మాట వినగానే ఇంకా కోపంతో రగిలిపోయాడు. ఆపై జబిల్లా బిన్ అయిహామ్‌ను చెంపదెబ్బ కొట్టేవారు కూడ ఉన్నారా? అని అడిగాడు. అందుకు ఆ ముసల్మానుడు ఇతరులను గూర్చి నాకు తెలియదు కాని హజ్రత్ ఉమర్ మాత్రం కొడుతాడు అని సమాధానం ఇచ్చాడు. ఈ సమాధానం వినగానే అతడు వెను వెంటనే ప్రదక్షణలు ముగించుకొని, నేరుగా హజ్రత్ ఉమర్ సమావేశ ప్రాంతానికి చేరుకున్నారు. ఆపై ఒకవేళ ఒక గొప్ప వ్యక్తి ఒక తక్కువ స్థాయి గల వ్యక్తిని చెంపదెబ్బ కొట్టినచో మీరు అతని విషయంలో ఏమి చేస్తారు? అని అడిగారు. అందుకు వారు ఆ తక్కువ స్థాయి గల వ్యక్తితో గొప్ప వ్యక్తి కి కూడ చెంపదెబ్బ కొట్టిస్తాము అని సమాధానం ఇచ్చారు. అందుకు మరల జబిల్లా మీరు నా మాటను సరిగా అర్థం చేసుకోలేదు. ఒకవేళ ఒక గొప్ప వ్యక్తి చెంపదెబ్బ కొట్టినచో మీరు ఏమి చేస్తారు? అని మరల అడిగారు. అందుకు హజ్రత్ ఉమర్ ఇస్లాంలో చిన్న పెద్ద అనే తారతమ్యాలు ఉండవు అని సమాధానం ఇస్తూ, జబిల్లా నీవైతే ఎలాంటి తప్పు చేయలేదు కదా? అని ప్రశ్నించారు. అందుకు అతడు అబద్ధమాడుతూ, లేదు నేను ఎవరిని చెంపదెబ్బ కొట్టలేదు, నేను కేవలం అడిగి తెలుసుకుంటున్నాను అని సమాధానం ఇచ్చి వెంటనే ఆ సమావేశం నుండి లేచి, తన తెగవారిని వెంట పెట్టుకొని తన దేశానికి పారిపోయాడు. అలా అతడు తన తెగవారందరితో మార్గభ్రష్టత్వంను పొందాడు. ముసల్మానులకు వ్యతిరేకముగా పోరాటం చేయడం కోసం రోమన్ సైన్యంలో చేరిపోయాడు. కాని హజ్రత్ ఉమర్ అతని గూర్చి ఏమాత్రం పట్టించుకోలేదు.

ఈ ప్రస్తావన ఇక ముందు కూడ కొనసాగుతుంది. ఇప్పుడు నేను కొంత మంది మృతుల విశిష్టతలను గూర్చి ప్రస్తావించెదను. వారిలో మొదటి మృతులు అబ్దుల్ వహీద్ వడాయిచ్ గారు. వీరు సదర్ జమాఅత్ కూడ. జర్మనికి చెందిన వెల్డరిన్ హౌస్ట్‌కు ఖుద్దాముల్ అహ్మదియ్యా కు మాజి అధ్యక్షులు, స్విట్జర్లాండ్ జాతీయ మాజి సెక్రటరి తర్బియత్‌గా కూడ కొనసాగారు. మే 12వ తేదినా ఎవరెస్ట్ శిఖరాన్ని ఎంతో విజయవంతముగా అధిరోహించి, దానిపై అహ్మదియ్యా పతాకమును ఎగరవేశారు. ఆ తరువాత క్రిందికి దిగి వస్తుండగా అనారోగ్యమునకు గురై 41వ సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వారి జ్ఞాపకార్థం వారి భార్య, ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు, తల్లిదండ్రులు, ఒక సోదరుడు, ఇద్దరు సోదరీమణులు ఉన్నారు.

స్విట్జర్లాండ్ అమీర్ తారీఖుల్ ముదస్సిర్ గారు ఈ విధముగా వ్రాసారు: అబ్దుల్ వహీద్ వడాయిచ్ గారు బాల్యం నుండి మృతి చెందు వరకు ఎల్లప్పుడు ఒక ఉత్సాహభరిత జమాఅత్ సభ్యుడిగానే కొనసాగారు. జమాఅత్ సభ్యుల దృష్ట్యా, పదవి దారుల దృష్ట్యా వారు ఒక ఆదర్శవంతమైన అహ్మదీయులుగా ఉండేవారు. వారు అహ్మదియ్యత్‌కు నమ్మినబంటు. అబ్దుల్ వహీద్ వడాయిచ్ గారు ఎల్లప్పుడు ఎంతో వినమ్రతతో జమాఅత్‌కు సేవలందించేవారు. వారి గుణగణాలలో గర్వం ఎక్కడా కనిపించదు. మానవ సేవా కార్యక్రమాలను చేపట్టమని కేవలం ప్రోత్సహించడమే గాకుండా స్వయముగా ఆచరించి ఇతరులకు ఆదర్శముగా నిలిచేవారు. ..... కు చెందిన అనేక ప్రాజెక్ట్‌ల కోసం ఆఫ్రికాకు కూడ వెళ్ళారు. అక్కడ కూడ వారు మానవ సేవలు చేసి చూపారు. వాటిని చూసి అనేక మంది నవయువకులు వారిని అనుసరించడం కోసం ఆఫ్రికాకు కూడ వెళ్ళారు. వీరు సదర్ మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్యాగా నియమితులైన రోజులలో నవయువకులను క్రమశిక్షణలో పెట్టడం కోసం, వారికి మంచి శిక్షణ ఇవ్వడం కోసం ఎన్నో నూతన మార్గలను అన్వేషించారు. పైగా యురోపియన్ సాంప్రదాయాలు, సంస్కృతుల పట్ల నవయువకులకు ఉన్న ఆసక్తిని కూడ వారిలో నుండి చెరిపివేశారు. వారి ఆర్థిక త్యాగాల స్ఫూర్తి కూడ చాలా ఆదర్శవంతమైనది.

జామిఅ అహ్మదియ్యా జర్మనిలో విద్యాభ్యాసం కొనసాగిస్తున్న వారి కుమారుడు చిరంజీవి తల్హా వడాయిచ్ మరియు స్విట్జర్లాండ్ అమీర్ గారు ఈ విధముగా వ్రాసారు: అబ్దుల్ వహీద్ వడాయిచ్ గారు పిల్లలకు మంచి క్రమశిక్షణను, మంచి బుద్ధులను నేర్పించారు. అందుకే వారి కుమారుడు జామిఆలో విద్యాభ్యాసం కొనసాగిస్తున్నాడు. ఒకవేళ సంక్షిప్తముగా వారిని గూర్చి చెప్పదలచినచో మృతులు అబ్దుల్ వహీద్ వడాయిచ్ గారు అల్లాహ్ మరియు అతని దాసుల హక్కులను చెల్లించు విషయంలో ఒక ఆదర్శవంతమైన అహ్మదీయులు. అహ్మదీయేతరులు కూడ వారి మృతిపై సంతాపంను తెలియజేశారు. మిష్టర్ స్టేఫన్ లార్డ్ ఇలా వ్రాసారు: వహీద్ వడాయిచ్ గారు వారితో కలిసి చాలా సంవత్సరాలు స్విస్ కంపెనీలో పని చేశారు. ఇది స్విట్జర్లాండ్‌లోనే అతి పెద్ద టెలికమ్యూనికేషన్ కంపెనీ. సుమారు ఒక సంవత్సరం పాటు వారి బృందంలో ప్రత్యేకముగా పని చేశాను. కేవలం వారిలో ఉన్న ఉద్యోగపరమైన సామర్థ్యతలను చూసి గాకుండా వారి జీవన విధానాన్ని చూసి నేను వారిని చాలా గౌరవించే వాడిని. వహీద్ వడాయిచ్ గారు ఎల్లప్పుడు చిరునవ్వుతో పలుకరించేవారు. ఇతరులకు సహాయాన్ని అందించేవారు, నమ్మకస్తులు, న్యాసవంతులు. అందుకే నేను వారితో కేవలం పనిని గూర్చియే కాకుండా ఇతరాత్ర విషయాలను గూర్చికూడ చర్చించేవాడిని.

మురబ్బి గారు ఇలా వ్రాసారు: మృతులు చాలా గొప్ప విశిష్టతలు

గల వ్యక్తులు. ఖిలాఫత్ పట్ల చాలా అభిమానం గలవారు. క్రమం తప్పకుండా జుమా నమాజ్ మస్జిద్‌లో సల్పేవారు. మిగిలిన నమాజ్‌లను మస్జిద్‌లో చదువుటకు పూర్తిగా ప్రయత్నించేవారు. తహజ్జుద్ నమాజ్ చదువేవారు. నేష్నల్ సెక్రటరి మాల్ రిజ్వాన్ గారు ఈ విధముగా వ్రాసారు: మృతులు మైక్రో సాఫ్ట్‌వేర్ కంపెని స్విట్జర్లాండ్ బ్రాంచిలో సాఫ్ట్‌వెర్ ఇంజనీయర్‌గా ఉద్యోగం చేసేవారు. ఒకసారి నాతో వారు ఇలా అన్నారు. మైక్రోసాఫ్ట్ స్విట్జర్లాండ్ బ్రాంచిని మూసివేసి, దానిని సెలికోన్ వేలికి తరలిస్తున్నారు. వారితో పాటు నన్ను కూడ రమ్మని అన్నారు. అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తూ, జీతంను కూడ పెంచుతామని, స్విట్జర్లాండ్ నుండి నా సామాగ్రిని కూడ వారే అక్కడికి సురక్షితముగా తరలిస్తామని అవకాశంను ఇచ్చారు. కాని నేనే ఆ అవకాశాన్ని తిరస్కరించాను. ఎందుకనగా నా వద్ద జమాఅత్ బాధ్యతలు కూడ ఉన్నాయి. వాటిని వదిలివేయాలని భావించడం లేదు. ఆ బాధ్యతలను వదిలి అక్కడి వెళ్ళడం ఏ మాత్రం ఇష్టం లేదు అని తెలిపారు. ఆ తరువాత మరి కొన్ని రోజులకు కలిసి, ఆ బ్రాంచిని స్విట్జర్లాండ్‌కు చెందిన పెద్ద కంపెనీ స్విస్ కొనుగోలు చేసి దానిని ఇక్కడి నుండి తీసుకపోయింది, నన్ను కూడ రమ్మన్నారు కాని అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఇక్కడే నాకు మరోక ఉద్యోగం లభించినది. కేవలం ఉద్యోగమే గాకుండా నా జీతాన్ని కూడ నా అధికారి జీతం కంటే ఎక్కువగా ప్రమోట్ చేశారు అని కూడ తెలిపారు.

నేష్నల్ సెక్రెటరీ ఉమూరె ఖార్జ జాహిద్ గారిట్లు తెలిపిరి. 26 సం॥ల నుండి వారు నాకు తెలుసు. ఖుద్దాముల్ అహ్మదియ్యాలో కూడ పని చేసే అవకాశము లభించినది. అక్కడ వారితో వుంటిని. చాలా మంచి మనస్కులు, నమాజులు, ఉపవాసములను పాటించేవారు. అధికంగా దుఆలు చేసేవారు. శ్రమజీవి, ఖిలాఫత్ పట్ల వీరాభిమాని. సానుభూతి పరులు, కలిసి మెలిసి వుండేవారు. యవ్వనము నుండే ఇతర యువకుల కంటే భిన్నంగా వుండేవారు. మృతుణ్ణి ఎన్నడు కోపములో చూడలేదు. వారి ముఖమున కోపమును లేదా ఆగ్రహమును చూడలేదు. ఎన్నడు గట్టిగా లేదా కఠినంగా మాట్లాడేవారు కాదు. తప్పులు కూడ జిరిగేవి. కాని మమ్ములను విడిగా పిలిపించుకొని మృదువుగా నచ్చచెప్పేవారు. చిన్నలతో పెద్దలతో ఎల్లప్పుడు మంచిగా, ఆనందముతో వ్యవహరించేవారు. చిన్నపాటి చిరునవ్వు ముఖముపై ఎప్పటికి వుండేది. ప్రాణము, ధనము, గౌరవమును త్యాగము చేయుటకు ఎల్లప్పుడు సిద్ధంగా వున్నారనుటకు సజీవ సాక్షి. స్విట్జరల్యాండ్‌లోని పాతిక యువకులకు మృతుడు విద్య, భవిష్యత్తు గురించి మార్గదర్శనము చేయడమే కాక డజన్లకొద్ది మందికి ఆదాయ మార్గములు చూపించుటకు సహకరించిరి. ఖుద్దాముల్ అహ్మదియ్యహ్ ఆధ్వర్యములో వారు అహ్మదియ్యహ్ హైకింగ్ క్లబ్ ఏర్పాటు చేశారు. పాతిక యువకులకు హైకింగ్ గురించి పరిచయం చేశారు. అసాధారణ సంకల్పము కలిగి వుండిరి. హైకింగ్ చేస్తుండగా మీకు భయము కలుగదా అని నేను ఒకసారి వారిని అడిగినాను. వారిట్లు తెలిపిరి. భయమేస్తుంది. నా కుటుంబము కు ఇది ఇష్టము లేదు. కాని నేను దానికి పరిష్కారము ఇట్లు వెతికినాను. నేను వర్తమాన ఖలీఫాతో భేటి అయ్యాను. వీరు నాతో కలిసిరి. నేను ఈ ప్రతిపాదన చేస్తాను అనుమతి లభించినచో మంచిదని భావించిరి. నా తరపున వారికి అనుమతి లభించినది. నేను ఏడు ఖండాల పర్వతములను ఎక్కి వాటిపై అహ్మదియ్యహ్ పతాకము ఎగరవేయాలని సంకల్పించితిని. నేను వద్దంటానని నాకు భయముండెనని వారు తెలిపిరి. వెళ్లగలిగినచో పతాకములను పాతండని నేను వారికి చెప్పితిని. కావున ఇప్పుడు ఇన్‌షాఅల్లాహ్ నేను అలాగే చేస్తాను. అనంతరం ఆ యువకుడు ఎన్నడు వెనక్కి తిరిగి చూడలేదు. ఈ గొప్ప లక్ష్యమును సాధించుటకు వారు నిరంతరం శ్రమించారు. ఒకటి తర్వాత మరో పర్వతమును ఎక్కారు. ప్రపంచములోని అన్నిటికంటే ఎత్తైన శిఖరము ఎవరెస్ట్ పర్వతమును కూడ ఎక్కి అహ్మదియ్యహ్ పతాకము ఎగురవేసే సత్కారము లభించినది. వ్రాసే వారిట్లు వ్రాసిరి. వారి మరణము అమరత్వము అనబడునా లేదా నాకు తెలియదు. కాని మృతునిలో వున్నటువంటి విశ్వాస భావాలు మాత్రము అమరులను కాంక్షించేవారిలో వున్నట్లు వుండెను. వాస్తవానికి వారు ఎంతటి పుణ్య, భావముతో ఇస్లాం, అహ్మదియ్యత్, అల్లాహ్ తఆలా సందేశమును అందించుటకు ప్రయత్నించానరగా నిశ్చయముగా నా దృష్టిలో వారిందులో సఫలమైనారు. ఈ లక్ష్యమును సాధించు ప్రయాణములోనే వారు అల్లాహ్ తఆలా వద్దకు చేరుకున్నారు. నిస్సందేహంగా వారు అమరత్వ స్థాయిని పొందారు. అల్లాహ్ తఆలా వారికి అమరత్వ స్థాయిని ప్రసాదించి, అమరులలో వారిని చేర్చాలని అల్లాహ్ తఆలాతో దుఆ చేస్తున్నాను.

ఒక మిత్రుడు ఇట్లు వ్రాసిరి. ఒకసారి నేను సదర్ గారిని ఇట్లు అడిగితిని. మీరు పర్వతములను ఎక్కుతున్నప్పుడు తమను తాము ప్రేరేపించుకొనుటకు ఫోన్‌లో ఏమి వింటారు. అప్పుడు నాకు సదర్ గారిట్లు తెలిపిరి. నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకములను డౌన్‌లోడ్ చేసుకున్నాను. ప్రయాణములో వాటిని వింటుంటాను. ఇంకా నేను సదర్ గారిని మరొక్కసారి ఇట్లు అడిగినాను. మీరు ఇంతటి ఎత్తులో, చలిలో ఎలా ప్రార్థన చేస్తారు. అప్పుడు వారిట్లు తెలిపిరి. మురబ్బి గారు! పర్వతములపై ప్రార్థన చేయుటలో నాకు చాలా ఆనందము కలుగుతుంది. నా మనసులో నేను ఇట్లు ఆలోచిస్తుంటాను. దైవ సందేశహరులు సైతం పర్వతములపై ఏకాంతములో ప్రపంచ అల్లరి నుండి దూరమునకు వెళ్లి ప్రార్థన చేస్తుంటారు. అబ్దుల్ వహీద్ వడాయిచ్ గారిట్లు వ్రాసిరి. నాకు ఒకసారి ఒక ప్రయాణ సంఘటన వినిపించారు. నార్త్ ఇలాస్కాలో వున్నటువంటి దనాలీ పర్వతము గురించి. అది ప్రపంచములోనే అత్యంత చల్లని పర్వతము. దానిని ఎక్కుతున్నప్పుడు వారి చూపుడు వేలు గడ్డకట్టెను అనగా ఫ్రీజ్ అయిపోయెను. గాయమయ్యెను. వారు ఆ గాయమును వైద్యునికి చూపించిరి. ఇది పూర్తిగా చెడిపోయినది, ఇప్పుడిది శరీర భాగముగా లేనందున ఈ వేలును తక్షణమే తొలగించాలని వైద్యులు సలహా ఇచ్చిరి. ఇది పూర్తిగా పనికిరాకుండా పోయింది. సదర్ గారిట్లు సమాధానమిచ్చిరి. ఇది చూపుడు వేలు. దీని ద్వారా మేము అల్లాహ్ తఆలా ఏకత్వమునకు సాక్ష్యమిస్తాము. అందుకే నేను ఈ వేలును కోయుటకు ఒప్పుకోను. దీని తర్వాత అల్లాహ్ తఆలా కరుణించెను. అనంతరం దుఆల తర్వాత ఈ వేలు పూర్తిగా మంచిగై పోయినది. వారి పుణ్యములను వారి సంతానము కొనసాగించుగాక! ప్రజలు చెప్పిన విధంగా వారి విశిష్టతలు, నేను కూడ వారిలో చూశాను. వారిలో ఆ విశిష్టతలు అంతకన్నా ఎక్కువే వున్నాయి. ఖిలాఫత్ ప్రతి ఆదేశమును వారు తుఃచః పాటించేవారు. కేవలం మాట్లాడేవారు కాదు. వాస్తవానికి వారు వినయము, విశ్వసనీయతలో చాలా ముందంజలో వుండిరి. ఇంకా ముందంజలో వెళ్లాలని వారు ప్రయత్నించేవారు. ఎవరు వెళ్లిపోయినందుకు కొరత ఏర్పడుతుందో వారిలో వీరొకరు. సారాంశమేమనగా నేను చెప్పినట్లు అల్లాహ్ తఆలా ధర్మము, అతని ఏకత్వ పతాకము ప్రతి ఎత్తైన శిఖరములో ఎగురవేయాలని వారి లక్ష్యముండెను. అందులో వారు సఫలమైనారు. అల్లాహ్ తఆలా వారితో క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక! వారి స్థాయి అంతస్తులను పెంచుగాక!

రెండవ ప్రస్తావన గౌ॥ అమతున్నూర్ గారిది. వీరు డాక్టర్ అబ్దుల్ మాలిక్ షమీమ్ గారి సతీమణి. గౌ॥ అమతుర్రషీద్ బేగం, మియాఁ అబ్దుర్రహ్మాన్ గారి కుమార్తె. వీరు జూన్ 15వ తేదీన వాషింగ్టన్‌లో మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. అల్లాహ్ తఆలా కృపాను సారము వీరు వసియ్యత్ చేసి వుండిరి. వీరు హజ్రత్ అక్బస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మునిమనుమరాలు. ఇదే విధంగా తల్లి గారి తరపున కూడ హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ రజియల్లాహు అన్‌హు గారికి మునిమనుమరాలు. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ మరియు సయ్యదహ్ అమతుల్ హై గారి మనవరాలు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులైన ప్రొఫెసర్ హజ్రత్ అలీ అహ్మద్ ఆఫ్ బిహార్ గారి మనుమరాలు. నేను చెప్పినట్లు వారి వివాహము మియాఁ అబ్దుల్ మాలిక్ షమీమ్ గారితో జరిగినది. వీరు మౌల్వీ అబ్దుల్ బాఖి గారి కుమారులు. అల్లాహ్ తఆలా వారికి ఇద్దరు కుమార్తెలను ప్రసాదించెను. వారి నికాహ్ ఖుత్బాలో హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ ఇట్లనిరి. నికాహ్‌లో చదువబడే పవిత్ర ఖుర్ఆన్ సూక్తులను చదివిన తర్వాత ఇట్లనిరి. కర్మల సంస్కరణ కొరకు స్పష్టమైన మాటలు అవసరమని ఒక విషయము తెలుపబడెను. అధికంగా ఇబ్బందులు, కష్టములు దుష్కర్మల ఫలితముగానే ఏర్పడుతుంటాయి. పరస్పర సంబంధములలో

దుష్కర్మలకు మూలము స్పష్టంగా మాట్లాడకపోవడమే. స్పష్టంగా, విశ్వాసపూరితంగా మాట్లాడినచో అపోహలకు ఎలాంటి ఆస్కారముండదు, ఎటువంటి వివాదము, కలహానికి ప్రమాదముండదు. సత్కర్మలను ఆచరించుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక! మనందరి కర్మల సవణకు అనుగ్రహించుగాక! స్పష్టమైన మాటకు మనము అలవాటు పడి ఇది మన ప్రత్యేకగా మారేటట్లు చేయుగాక! వీరితో పాటు మరో ఐదారు నికాహ్‌లుండెను. కాని వీరి గురించి ఇట్లనిరి. బంధుత్వముపరంగా వీరికి నాకు ఎలాంటి సంబంధమున్నదనగా వీరు నాకు వరుసకు కుమార్తె అవుతారు. ఈ వధువు మియాం అబ్దుర్రహీమ్ మరియు నా చిన్న చెల్లె అమతుర్రషీద్ గారి కుమార్తె అమతున్నూర్. వీరి నికాహ్ మౌల్వీ అబ్దుల్ మాలిక్ గారి కుమారులైన డాక్టర్ అబ్దుల్ మాలిక్ షమీమ్ గారితో జరుగుతుంది. అనంతరం వారిట్లనిరి. ఈ సంబంధముతో పాటు ఇతర ఐదు సంబంధములకు కూడ అల్లాహ్ తఆలా తమ ప్రత్యేక కరుణతో అనేక ఆనందములు ప్రసాదించుగాక! వివాహబంధముతో ఒక్కటవుతున్న ఇద్దరి కొరకు, అహ్మదియ్యత్ కొరకు, వాస్తవానికి ఇస్లాం కొరకు మేలు జరగవలెను. ఒక సుదీర్ఘ కాలము శ్రమించిన తర్వాత అహ్మదియ్యత్ ఇస్లాం మార్గములో చిట్టచివరి సఫలము పొందవలసి వున్నది. కావున ఒక తరం తర్వాత మరో తరం వరుసగా సంస్కరణ పొందుట మంచి మేధాశక్తి ఏర్పడుట చాలా ముఖ్యము. అల్లాహ్ తఆలా కరుణ కలుగనిచో మానవ ప్రయత్నములన్నియు విఫలం, వృథా, నిష్ఫలితమయ్యే అవకాశమున్నది. కనుక ఈ సంబంధములలో, జమాఅత్‌లో ఏర్పడే సంబంధములలో లేదా మున్ముందు ఏర్పడే సంబంధముల ఫలితముగా అల్లాహ్ తఆలా కృపానుసారము ఇస్లాం దృఢత్వము, ఇస్లాం ఉన్నతి కొరకు తగిన ఏర్పాట్లు కలుగవలెనని మనము దుఆ చేయుదుము.

రాకుమారి అమతున్నూర్ గారికి జమాఅత్ సేవలందించు అనుగ్రహము కూడ లభించెను. జాతీయ శిక్షణ కార్యదర్శి అమెరికాగా పని చేసిరి. జాతీయ ఉపాధ్యక్షురాలు అమెరికాగా వుండిరి. స్థానిక సదర్ లజ్నా వాషింగ్టన్‌గా వుండిరి. వివిధ కమీటీలలో సభ్యురాలిగా వుండిరి. వీరి పెద్ద కుమార్తె అమతుల్ ముజీబ్ ఇట్లు తెలిపిరి. ఎల్లప్పుడు ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిచ్చిరి. ప్రజల కొరకు అత్యంత సానుభూతిపరురాలిగా వుండిరి. మా తల్లి గారు ఎవరికైనా సహాయము చేయగలిగినచో అసాధారణంగా సహాయము చేసేవారు. తమ ప్రార్థన గురించి చాలా శ్రద్ధ చూపించేవారు. ఐదు పూటల నమాజులతో పాటు రాత్రి నాకు ఎప్పుడు మెలకువ వచ్చినను తహజ్జుద్ చదువుతున్నట్లు నేను వారిని చూశాను. అమతున్నూర్ గారి భర్త ఒక ప్రమాదములో మృతి చెంది వుండిరి. వారి కుమార్తె ఇంకా ఇట్లు తెలిపిరి. మా తండ్రిగారు మృతి చెందిన తర్వాత 20 సంవత్సరములు వితంతువుగా జీవితము గడిపినారు. ఈ పరిస్థితిలో కూడ వారు అల్లాహ్ తఆలాపై సంపూర్ణ నమ్మకము కనబర్చిరి. కృతజ్ఞత భావం చాలా ఎక్కువగా వుండెను. అల్లాహ్ తఆలా కృపలు, కరుణలు మాపై చాలా ఎక్కువ వున్నాయని అనేవారు. కృతజ్ఞత తెలిపినచో ఎక్కువ ఇస్తానని, కావున ఎల్లప్పుడు నాకు కృతజ్ఞతలు తెలుపండని అల్లాహ్ తఆలా బోధించెనని తరచుగా చెప్పేవారు. విశాల హృదయముతో అతిథి మర్యాదలు చేయుట, ప్రజల కొరకు నిజమైన సానుభూతిపరురాలిగా వుండుట. బంధువులతో కలిసి మెలిసి వుండు ప్రత్యేకతలను తెలిపేవారు. మా తల్లిగారి నోట హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ వాక్యమును అనేకసార్లు విన్నాము. ఎవరైనా మీతో కలిసిమెలిసి వున్నప్పుడు మీరు కూడ కలిసి మెలిసి వుండుట బంధుత్వము కాదు. తమ ప్రతి బంధుత్వములో, సంబంధములో ప్రతి ఒక్కరిలో వారీ విశిష్టతను అన్వేషించేవారు. రక్త సబంధములు, జమాఅత్ ప్రజలు, పొరుగువారి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించేవారు. ఎవరైనా క్రొత్త అతిథురాలు వచ్చినచో ఆమెను అన్వేషించేవారు, ఆమెతో కలిసి కూర్చొని, ఆమెకు స్వాగతం పలికేవారు. ఆమె ఆదరించేవారని చాలా మంది వ్రాశారు. వారి రెండవ కుమార్తె ఇట్లు వ్రాసిరి. జమాఅత్ ప్రజలతో అనగా క్రొత్తగా చేరినవారితో వారికి చాలా ఆదరాభిమాన సంబంధముండెను. ప్రజలు కూడ వారిని చాలా అభిమానించారు. మానవులకు అనగా ప్రతి ఒక్కరికి సహాయము చేయాలని ఆశించేవారు. వారితో ఎవరైనా కలిసినప్పుడు వారి అవసరాలను తీర్చలేక పోతానేమో అని చాలా చింతించేవారు. అమతున్నూర్ గారి పెద్ద సోదరి అమతుల్ బసీర్ గారిట్లు వ్రాసిరి. ఒక ఆఫ్రీకన్ అమెరికన్ స్త్రీ సిస్టర్ షుకూరహ్ అని వుండేవారు. వీరు హజ్‌కు వెళ్లినప్పుడు వారు స్వప్నములో ఇట్లు చూసిరి. నౌషీ అనగా అమతునూన్నర్ గారి గృహము మక్కాలో వున్నది. సిస్టర్ షుకూరహ్ వారిని కలవడానికి వెళ్లినప్పుడు వారితో ఇట్లనిరి. నేను మీ వద్దకు చేరుకున్నాను. వీరు సుమారు 18 సంవత్సరములు నౌషీ గారి వద్ద వుండిరి. వారి సోదరి అనగా అమతుల్ బసీర్ గారిట్లు వ్రాసిరి. 18 సంవత్సరములు ఆఫ్రీకన్ అమెరికన్ అయిన సిస్టర్ షుకూరహ్ నౌషీ గారి వద్ద వుండిరి. 8 సంవత్సరములు ఆమె మొత్తం మంచానికే పరిమితైరి. చూపు పూర్తిగా పోయెను. నౌషీ గారు వారికి సపర్యలు చేసిరి. వారికి నమాజులు కూడ చదివించేవారు. ఎందుకనగా ఆమె మరచిపోయేది. సిస్టర్ షుకూరహ్‌కు చలా సేవలు చేస్తున్నట్లుగా నేను కూడా చూశాను. నేను అమెరికా వెళ్లినప్పుడు ఆమె స్వయంగా వారిని వీల్ చైర్ మీద కూర్చోబెట్టుకొని నాతో భేటి చేయించేందుకు ఆమెను తీసుకొని వచ్చిరి. సిస్టర్ షుకూరహ్ కూడ ఆమె సేవలకు కృతజ్ఞత తెలిపేవారు. ప్రచారము పట్ల ఆసక్తి వుండెను. ఏదో ఒక రకంగా జమాఅత్ గురించి చెప్పుటకు ప్రయత్నించేవారు. పాకిస్తాన్‌లోని ఏ ప్రాంతము నుండి వచ్చారని ఎవరైనా అడిగినచో ఎల్లప్పుడు రబ్వా అని చెప్పేవారు. ఇలా సంభాషణ ముందుకు నడిసేది. యూదుల ఒక కుటుంబముకు అహ్మదియ్యత్ స్వీకరించే అనుగ్రహము లభించెను. ఈ కుటుంబములోని ఒక మహిళ పేరు రుఖయ్యహ్ అసద్ కాగా ఆమె అమెరికా జాతీయ కార్యవర్గ సమితిలో కూడ చేరిరి. వారిట్లు తెలిపిరి. అమతున్నూర్ గారు చాలా ప్రియమైన వ్యక్తిత్వం కలిగి వుండిరి. అనేకులు వారితో ప్రయోజనము పొందారు. వారితో కలిసి వుండే అవకాశము లభించిన ప్రతి ఒక్కరు వారి విశిష్టతలను కొనియాడేవారు. వారు ఆచరణాత్మకంగా ఇస్లాం అహ్మదియ్యత్ ప్రకారము జీవితము గడిపిరి. తద్వారా ప్రజలు వారితో ప్రభావితులైరి. వారు ప్రజల కొరకు ఆదర్శవంతురాలిగా వుండిరి. వాస్తవంగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రచన ఆధారంగా లజ్నా శిక్షణ కొరకు వారు తమను తాము అంకితం చేసి వుండిరి. వారు ప్రతి ఒక్క కార్యక్రమములో పాల్గొన్నారు. ఎల్లప్పుడు ఉచిత సేవలందించిరి. సహనము, స్థిర్యము, సంకల్పముతో పాటు తమ కష్టములు, ఇబ్బందులను ఎదురించిరి. ఇలా వారు ఇతరులకు ఆదర్శంగా నిలిచిరి. ప్రేమ, వినయముతో వారు ప్రచారము చేశారు. క్రొత్త అతిథులకు మర్యాదలు చేయుటలో అందరికంటే ముందుండిరి.

యువతులకు, వృద్ధ స్త్రీలకు వారు మంచి అదర్శవంతురాలిగా వుండిరి. ఈ స్త్రీ ఇట్లు వ్రాసిరి. వీరి వయసు పెరుగుతున్న కొద్ది వారి గౌరవము నా హృదయములో పెరుగుతు పోయెను. ఇంకా ఇట్లు వ్రాసిరి. మనము సేవ చేయవలెను. పేదల, పీడితులకు సహాయము చేయవలెను. వాస్తవనాకి నౌషీ అత్తమ్మ బంధువులు కాని వారి సేవ కొరకు కూడ సంవత్సరాల కొద్ది తమ సమయము కేటాయించిరి. తమ స్వంతానికి సమయము కేటాయించక సేవ కొరకు తమ సమయము ను కేటాయించిరి. ఇంకా ఆఫ్రీకన్ అమెరికన్ ఇతర

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
➤ Rajahmundry
➤ Kadiyapu lanka, E.G.dist.
➤ Andhra Pradesh 533126.
➤ #email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).**

మహిళలు సైతం ఇట్లు వ్రాశారు. మాతో వారు చాలా అభిమాన సంబంధము నెరిపిరి. అహ్మదియ్యత్ బోధన గురించి మాకు చాలా నేర్పించారు. వారి పుణ్యములను వారి సంతానము కొనసాగించుటకు, ఖిలాఫత్‌తో ముడిపడి వుండుటకు అనుగ్రహించు గాక! ఖిలాఫత్ పట్ల వారు విశ్వసనీయ సంబంధము నెరిపిరి. నాతో సంపూర్ణ విధేయత, నిరాడంబర ఉదాహరణ చూపినట్లు నేను కూడ చూశాను. అల్లాహ్ తఆలా వారితో క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక!

మరో ప్రస్తావన గౌ॥ బిస్మిల్లాహ్ బేగం గారిది. వీరు గౌ॥ నాసిర్ అహ్మద్ ఖాన్ బహాదుర్ షేర్ మాజీ అఫ్సర్ హిఫాజతె ఖాస్ గారి సతీమణి. జూన్ 14వ తేదీన జర్మనీలో 84 సం॥ల వయసులో మృతి చెందారు. వారి వంశములో అహ్మదియ్యత్ వారి తండ్రి హజ్రత్ చౌధ్రి మజ్‌హరుల్ హఖ్ ఖాన్ కార్‌ఘుడీ ద్వారా వచ్చినది. ఖాదియాన్‌లోని బోర్డింగ్ పాఠశాలలో పని చేయు అనుగ్రహము కూడ వారికి లభించినది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ చొక్కా ప్రసాదముగా వారికి ప్రసాదించిరి. వీరికి ఐదురుగు కుమార్తెలు ఇద్దరు కుమారులున్నారు. వారి ఒక కుమారుడు మహ్మూద్ అహ్మద్ గారు మురబ్బి సిల్సిలహ్, మిష్నరి ఇంచార్జిగా వున్నారు. అమీర్ జమాఅత్‌గా కూడ వున్నారు. మన ముబల్లిఘ్ అయిన మహ్మూద్ అహ్మద్ గారిట్లు వ్రాసిరి. తండ్రి మృతి చెందిన తర్వాత పొలముల ద్వారా వచ్చే నగదు మొత్తం నుండి మొదట చందా చెల్లించేవారు. తండ్రి గారి పెంషన్‌ను ఖర్చు చేయకుండా సమాకూర్చేవారు. ఆ నగదుతో తాహిరాబాద్ జునూబిలో మస్జిద్ నిర్మించిరి. ఖిలాఫత్‌తో ముడిపడివుండాలని వారు ఎల్లప్పుడు మాకు హితబోధ చేసేవారు. ఇంకా ఇట్లు వ్రాసిరి. తండ్రి గారు మృతి చెందిన తర్వాత వారు మాకు తల్లిదండ్రుల ఇద్దరి ప్రేమ అందించిరి. తండ్రి లోటును వారెన్నడు మాకు కలిగించలేదు. అప్పుడు నేను జామిఅహ్ అహ్మదియ్యాహ్‌లో మొదటి సంవత్సరములో వుంటిని. నువ్వ ధార్మిక సైనికుడివి, నువ్వు ధర్మము కొరకు జీవితము అంకితం చేశావు. వర్తమాన ఖలీఫా ఎక్కడ నిలబెట్టినా అక్కడే నిలబడవలెను. చివరి వరకు ఇవే మాటలు చెప్తుండేవారు. ఇంకా ఇట్లు వ్రాసిరి. ఆరంభములో మా గ్రామము నుండి మా తండ్రి గారు మాత్రమే వచ్చి రబ్వాలో నివాసము ఏర్పరచుకొనిరి. కావున గ్రామము నుండి తరచుగా మా బంధుమిత్రులు రబ్వా వస్తుండేవారు. వారి నివాసము, భోజనము కొరకు చాలా సంతోషముతో తగిన ఏర్పాట్లు చేసేవారు. తమ ఆర్థిక ఇబ్బందిని ఎవరికి తెలియకుండా తమ స్థోమతను మించి అతిథిమర్యాదలు చేసేవారు. పొరుగువారి హక్కులు చెల్లించుటలో వారికి వారే సాటి. నా సహవిద్యార్థులను సైతం తమ పిల్లల్లాగే భావించేవారు. విదేశాల నుండి లేదా బయటి నుండి వచ్చిన విద్యార్థులను ఇంటికి తీసుకొని రా తద్వారా జామిఅహ్‌లో వారు కొంచెం సంతోషంగా వుండగలరు. ఇలా తరచుగా చెప్పేవారు. తల్లిగారి ఆదరాభిమానాలు జామిఅహ్ విద్యార్థులకు లభించినవి. ఇందుకు అనేక మురబ్బీలు సాక్ష్యముగా వున్నారు. వారి అభిమానము పొందిన విద్యార్థులలో పాకిస్తాన్‌తో పాటు ఇండోనేషియా, ఆఫ్రీకన్ విద్యార్థులు కూడ వున్నారు. ఇంకా ఇట్లనిరి. వారి వద్ద వుండే డబ్బులు మొత్తం పంచి పెట్టేవారు లేదా చందాలో చెల్లించేవారు. తమ వద్ద పెట్టుకొమ్మని చెప్పే ధైర్యము ఎవరికి లేకుండెను. మురబ్బి గారు ప్రచార మైదానములో అనగా ఫిజీలో మిష్నరి ఇంచార్జి, అమీర్‌గా వున్నందున తమ తల్లి జనాజ నమాజ్‌లో పాల్గొనలేక పోయారు. అల్లాహ్ తఆలా వారికి కూడ సహనము, ప్రశాంతత ప్రసాదించుగాక! ఇంకా వారి సంతానమునకు కూడ సహనము కల్గించుగాక! వారి పుణ్యములను కొనసాగింతురు గాక! అల్లాహ్ తఆలా మృతురాలితో క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక!

మరో ప్రస్తావన జావేద్ రుష్దీ గారిది. వీరు చౌధ్రి అబ్దుల్ ఘనీ రుష్దీ రావల్పిండి గారి కుమారులు. కొంత కాలము క్రితం వీరు మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. అల్లాహ్ తఆలా కృపానుసారము మృతులు వసియ్యత్ చేసి వుండిరి. సైన్యము నుండి పదవి విరమణ పొందిన తర్వాత పూర్తిగా జమాఅత్ సేవలలో నిమగ్నమై వుండిరి. విద్యా కార్యదర్శి, వఖ్ఫె జదీద్ కార్యదర్శి, వివాహ సంబధముల కార్యదర్శితో పాటు తమ ప్రాంత వసాయా కార్యాదర్శిగా కూడ సేవలందించిరి. మూడు సార్లు తమ ప్రాంత సెటిలైట్ టౌన్ రావల్పిండికి సదర్‌గా వుండిరి. చాలా దుఆలు చేసేవారు. మౌనముగా ప్రజలకు సహకారమందించేవారు. సహాయ స్వభావము కలిగి వుండిరి. బంధువులకు, పొరుగువారికి, ఇతర సభ్యులకు కఠిన పరిస్థితులలో సహాయము, మార్గదర్శనము చేసేవారు. మంచి వ్యవహారశైలి, సమస్యకు పరిష్కారము కనుగొనేవారు. అల్లాహ్ తఆలా వారితో క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక! నమాజ్ తర్వాత వీరందరి జనాజ ప్రార్థనలు చదివింతును. ఇన్‌షాఅల్లాహ్. ఖుత్బా సానియా....

---

హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) తమ బాల్యపు ఒక ఘటణను తెలిపిరి: మేము బాల్యంలో ఒక కథను వినేవారము, ఆ కథను విని మేము నవ్వుకునేవారము, వాస్తవానికి అది నవ్వడంకు బదులు రోదించుటకు తయారు చేయడమైనది. ఆ కథలో నేటి ముసల్మానుల దీనస్థితిని పేర్కొనడం జరిగినది. కాని ఆ కథను తయారు చేసిన వారు కేవలం సూచన ప్రాయంగానే ముసల్మానుల దీనస్థితిని తెలుపడమైనది. తద్వారా మౌల్వీలు అతనిని వెంబడించకూడదని ఆ వ్యక్తి తలిచెను. ( ఒకవేళ ఏవరైన అహ్మది కూడ ఈ విధముగా ప్రవర్తించుచున్నచో వారు సంస్కరించు కొనవలెను) ఆ కథ ఏమిటనగా ఒక పని మనిషి సహేరి సమయంలో క్రమం తప్పకుండ నిద్ర లేచేది. కాని ఉపవాసం మాత్రం ఉండేది కాదు. బహుశా తమకు పనిలో సహాకరించుటకు నిద్రలేచుచున్నదని యజమానురాలు భావించినది. కాని ఆమే ఉపవాసం ఉండడం లేనందున అనవసరంగా ఆమేను ఎందుకు ఇబ్బందికి గురి చేయాలి, ఆ సమయపు పనిని నేనే స్వయంగా చేసుకొందునని ఆలోచించినది. కావున రెండు మూడు రోజుల తరువాత యజమానురాలు ఆ పని మనిషితో అమ్మాయి సహేరి సమయంలో నీవు మేల్కొవలసిన అవసరం లేదు. ఆ సమయపు పనిని మేమే స్వయంగా చేసుకొందుము, నీవు ఆ సమయంలో కష్టపడకుము అని తెలుపెను. ఈ విషయం వినిన వెంటనే ఆ పని మనిషి చాలా ఆశ్చర్యముతో తన యజమానిరాలు వైపు చూస్తు మీరు నాతో ఏమి అంటున్నారు. ఓ యజమానురాలా! నేను నమాజ్ చేయడంలేదు. ఉపవాసం ఉండడం లేదు. ఒకవేళ కనీసం నేను సహేరి కూడ భుజించనిచో నేను మార్గ భ్రష్టురాలిని అవుతానని చెప్పెను. వాస్తవానికి ముసల్మానుల దీనస్థితిని ఈ విధముగా చూపడం జరిగినది. ( లేదా ఇది నమాజ్ చేయనివారి దీనస్థితిని తలపించును) హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) మరల ఇలా తెల్పిరి: ఇతర పదాలలో ముసల్మానులను అబ్బాయిలు మీకు జుమతుల్ విదాతో ఏమి ప్రయేజనం, ఎందుకు మీపై భారంను వేసుకొనుచున్నారు, మిగిలిన జుమా నమాజులు చదువరు కావున ఈ జుమతుల్ విదా చదవకండిరా! అని అదేశించినచో, వారు ఆశ్చర్యముతో మీ ముఖములను చూస్తు ఇట్లనెదరు. సోదరా! మీరు ఏమి అంటున్నారు. ప్రతి రోజు నమాజుల కొరకు నేను మస్జద్‌కు రావడం లేదు, ఉపవాసములు ఉండడం లేదు, ఒకవేళ జుమతుల్ విదా కూడ నేను చదువనిచో నేను మార్గభ్రష్టున్ని కాగలను. కావున కేవలం ఒక సమయపు నమాజ్ కొరకు మస్జిద్‌కు విచ్చేసి భాధ్యతలన్నియు పూర్తి అయినాయి అనుకోవడం కూడ వినోధ భరితమైన చర్యయే అగును,

| పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలు | ఓ జనులారా! మీ ప్రభువు నుండి మీ వద్దకు సత్యముతో ప్రవక్త వచ్చియున్నాడు. కనుక విశ్వసింపుడు. ఇది మీకు మంచిది. అయినను మీరు నిరాకరించినచో భూమ్యా కాశముల యందున్న దంతయు నిశ్చయముగా అల్లాహ్‌దే. (నిసా: 171). |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

| పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలు | ముందు విశ్వసించి, తరువాత విశ్వానరహితులై, తిరిగి విశ్వసించి, మరల విశ్వాస రహితులై, విశ్వాసరాహిత్యమును పెంపొం దించుకొను వారిని నిశ్చయముగా అల్లాహ్ ఎన్నడును క్షమించడు. వారికి సరియైన మార్గమును చూపడు. (నిసా: 138) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు తమ అనేక ఖుత్బాలలో, ఉపన్యాసములలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ప్రస్తావించిన పలు గుణపాఠము గల విషయములు, కథలను ప్రస్తావించినారు. వివిధ సమయములలో వీటిని నేను ప్రస్తావించినాను, నేడు కూడ కొన్నిటిని ప్రస్తావింతును.

అల్లాహ్ తఆలా తన వైపు నుండి ఒకరిని నియమించినప్పుడు లేదా సందేశహరులను పంపినప్పుడు వారికి సహకరించును, సహాయ మందించుననే ఆంశంను హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు ఒక జుమా ప్రసంగంలో ప్రస్తావించినారు. సత్యమును బహిర్గత పరచుటకు, ప్రపంచములోని అధిక జనాభాను వారి నేరముల వలన శిక్షించదలచినచో శిక్షించుటకు సంశయించదు. వారిని తప్పక శిక్షించును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఈ విషయంపై తెలిపిన ఒక కథను ప్రస్తావించుచు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) ఇట్లనిరి. బాల్యములో మాకు కథలు వినాలనే ఉత్సాహము అధికముగా ఉండేది. మేము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారిని కోరగా గుణపాఠము కలిగింపజేసే కథలు మాకు వినిపించేవారు. ( ఈ ఆంశంను తెలుపుచు మరల వారు (ర.అ) ఇట్లనిరి) అలా వారు (అ.స) వినిపించిన కథలలో ఒకకథ నేటికి నాకు గుర్తున్నది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు వినిపించిన ఆ కథ ఇలా కలదు. హజ్రత్ నూహ్ అలైహిస్సలాం గారి కాలంలో ప్రజలు చాలా చెడిపోయినందున, పాపములు అధికముగా చేసినందున తూఫాన్ వచ్చినది. ఆ కథ ప్రకారం ఒక పర్వతపు శిఖరంపై ఒక వృక్షము ఉండెను, ఆ వృక్షపు గూటిలో ఒక పక్షిపిల్ల గలదు. ఆ పక్షిపిల్ల తల్లి ఎక్కడికో వెళ్ళితిరిగి రాలేకపోయనది. బహుశా అది మరణించినదో. లేదా మరేదైన కారణంతో రాలేకపోయెను. కొన్ని రోజులు గడిచిన పిమ్మట ఆ పక్షిపిల్లకు దాహం వేసెను. దాహం వలన అది తల్లడిల్లి పోయినది. చివరికి ఆ దప్పికను తట్టుకోలేక తన నోటిని తెరువసాగెను. ఆ పక్షిపిల్ల బాధను చూసిన దేవుడు వెంటనే తన దూతలతో మీరు ఆ పర్వతపు శిఖరంపై గల వృక్షముపు గూటిలోని ఆ పక్షిపిల్లకు నీరు అందునంత ఎత్తుకు చేరు విధముగా భూమిపై వర్షమును కురిపించుమని ఆదేశించెను. ఆ ఆదేశమును విన్న దైవదూతలు ఓ అల్లాహ్! అచటి వరకు నీరు చేరునంతగా వర్షింప జేసినచో ప్రపంచమంతయు మునిగిపోవునని వేడుకొనిరి.అందుకు అల్లాహ్ తాలా మరేమి పర్వాలేదు, నాదృష్టిలో ప్రపంచీకులకు ఈ పక్షిపిల్లకు ఉన్నంత ప్రాధాన్యత కూడ లేదని తెలిపెను.

(సేకరణ: ఖుత్బాతే మహమూద్ సంపుటి 17, పుట 678-679)

వాస్తవానికి ఇదొక కథ. కాని సత్యము, సన్మార్గముపై లేని ప్రపంచమంతయు కలిసి కూడ అల్లాహ్ తఆలా దృష్టిలో ఆ పక్షిపిల్లకు గల విలువకు సమానము కాదనే గుణపాఠము ఇందులో గలదు.

సత్యముపై నిలువవలెనని మనము ఈ కథతో గుణపాఠము నేర్చుకొందుము. ప్రపంచముపై ధర్మమునకు ప్రాధాన్యత ఇచ్చెదము, తమలోని దుష్టత్వములను దూరము చేసుకొందుము, సత్కార్యములను కొనసాగించెదమని మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించినందున మనలను మనము పరిశీలించు కోవలయును. కాని కాలము గడుచుచున్న కొద్ది తమ స్థితిలో ప్రగతి బదులు క్షీణత వచ్చుచున్నచో, మన స్థితి దిగజారుచున్నచో మనము మన ఉద్దేశముతో దూరము పోవుచున్నాము. అప్పుడు అల్లాహ్ తఆలా కూడ మనలను పట్టించుకోడు.

ప్రపంచ పరిస్థితులు నానాటికి ఏవిధముగా మారుచున్నవో మనకు తెలియనిది కాదు. అనేక దేశాలలో ఇటు ప్రజలు, అటు ప్రభుత్వాలు పరస్పరం హక్కులను చెల్లించుకోవడం లేదు. అల్లకల్లోల స్థితులు గలవు. ఈ అల్లకల్లోల స్థితులు బహిర్గతం కాని దేశాలలో లేదా చాలా భయానక స్థితిలేని ప్రాంతాలలో కూడ ప్రజలు అల్లాహ్ నుండి దూరమైపోవుచు, అల్లాహ్ ఆదేశాలకు భిన్నంగా అతనిని దూషించుచు, చెడుగా మాట్లాడుచు, అతనిని హేళన చేయుటకు ప్రయత్నించుచున్నారు. అచటి మురికి కూపంలో ఎంతగా మునిగిపోయారనగా, వ్యక్తిత్వంకు భిన్నమైన పనులకు కూడ చట్ట బద్ధత కల్పించుచు వాటిని ఆచరింప జేయుచున్నారు. ఒక విధముగా చెప్పదలచినచో చెడు పనులు చేయనివారే చట్టం దృష్టిలో దోషులు. ఈ భూకంపములు, తూఫాన్, అల్లర్లు, విపరీత వర్షములకు కారణము పాపములు అధికమగుటయే. ఇది కేవలం అల్లాహ్ తఆలా జారీ చేయుచున్న హెచ్చరిక మాత్రమే. అల్లాహ్ తఆలా హెచ్చరించుచున్నాడు. ప్రపంచమును చైతన్యపరచుట, తమను సంస్కరించుకొననిచో అల్లాహ్ తఆలా ప్రపంచములో ఘోర విపత్తును సృష్టించవచ్చునని తెలుపుట అహ్మదీయుల ప్రాథమిక బాధ్యత. అల్లాహ్ తాలా ప్రపంచీకులకు తెలివిని ప్రసాధించుగాక!

నేడు మనము చూచుచున్న విషయాలలో ప్రధానమైన ఆంశం, ఎల్లప్పుడు చర్చకు వచ్చు విషయం ఏమనగా ప్రపంచములో తమ హక్కులను పొందుటకు మాత్రమే మాట్లాడుదురు. దానితో ఇతరులకు ఎంత నష్టము కలుగునో చూడరు. ఒక స్వచ్ఛమైన ముస్లిం ఇట్టి విషయంలో ఏవిధముగా నడుచుకొనవలయునో మార్గదర్శనంను సూచించు ఒక అద్భుత ఉదాహరణను మీముందు ప్రస్థావించెదను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వినిపించిన మరో కథను హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) ఇలా వినిపించిరి: ఒక అనుచరుడు తన గుర్రమును మరోక అనుచరునికి విక్రయించుటకు తీసుకవచ్చెను. దాని వెల సుమారు రెండు వందలని తెలిపెను. అందుకు రెండవ అనుచరుడు నీవు తెలిపిన వెలకు నేను నీ గుర్రమును ఖరీదు చేయలేను, ఎందుకనగా నీ గుర్రము వెల నీవు చెప్పినదానికి రెండు రెట్లు అధికముగా ఉండుననెను. మరల బహుశా నీకు గుర్రము వెల తెలియదు కావచ్చును అనెను. అయినకూడ ఆ గుర్రపు యజమాని అంత పెద్దమొత్తంను తీసుకొనుటకు నిరాకరించెను. పైగా నా గుర్రము అంతపెద్ద మొత్తంనకు వెల చేయదని తెలసి నేను ఎలా తీసుకోగలనని తెలపెను. ఈ విధముగా వారిరువురిలో మాట మంతి కొనసాగుచుండెను. చివరికి మూడవ వ్యక్తి ద్వారా వెల నిర్ధారించుకొనిరి. ఆ ఇరువురు అనుచరులు అనుసరించినది నిజమైన ఇస్లాం భోధన. ప్రతి వ్యక్తి తన హక్కు తీసుకునే బదులు ఇతరుల హక్కులను చెల్లించు, స్థాపించుటకు ప్రయత్నించవలెనని ఇస్లాం ఆదేశించుచున్నది.( హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) ఈ కథను వినుపించుచున్న రోజులలో ధర్నాలు కొనసాగుచుండెను) ఏరోజున ఈ భోధనలపై అమలు జరుగునో ఆ రోజున ఈ దర్నాలన్నియు అంతమవును. కాని ఏవ్యక్తి అయిన తన హక్కును కొరుచున్నచో, అతను ఆ హక్కుకు అర్హుడైనచో దానిని నెరవేర్చడము అతి చిన్న సత్కార్యముగా భావించబడును. చాలా కాలం నుండి మనము ఇతరుల హక్కులను అనుభవించడం, వాటి నుండి ప్రయోజనం పొందడము అనునది ఇస్లామేతర భోధన. అంతేగాక ఇతరుల హక్కులను మనహక్కుగా భావించుకొను అలవాటు మనలో కలదు, కావున మనము ఇతరుల హక్కులను చెల్లించడం లేదు. (సేకరణ: ఖుత్బాతే మహమూద్, సంపుటి 17. పుట 137) ఇది చాలా చెడు అలవాటు మరియు ఇస్లాం భోధనలకు విరుద్ధమైనది.

ఉదాహరణకు నేడు అభివృద్ధి చెందుచున్న దేశాలలో ఆలోచించకుండ ధర్నాలు చేయు అవకాశంను కల్పించడం జరిగినది. ఆ ధర్నాలకు హద్దులు కూడ నిర్ణయించలేదు. నేడు యు,కే వంటి దేశాలలో జూనియర్ డాక్టర్లు ధర్నాలు చేయుచున్నారు. వీటివలన రోగులు కలత చెందుచున్నారు. తమ హక్కులను నెరవేర్చుకునే ప్రయత్నంలో వైద్యం చేయకుండానే రోగుల హక్కులను కాల రాయడమే గాక, వారి జీవితాలతో ఆడుకొనుచున్నారు. ఈ సారి సాగిన జపాన్ పర్యటనలో చాలా మంచి స్వభావికులైన ఒక క్రైస్తవ పాద్రి శాంతికి అసలు నిర్వచనమేమిటి ? దానిని ఎలా స్థాపించగలము?. శాంతికి అసలు నిర్వచనమేమిటో నేటి వరకు నాకు సరియైన సమాధానము లభించలేదు, అని ప్రశ్నించిన విషయం నాకు గుర్తున్నది. నేనింతకు ముందే దీని సమాధనమును ఇచ్చితిని. ఈ విషయంలో "తాము కోరుకొనునదే ఇతరులకు కోరుకొనుమని " ఇస్లాం తెలుపుచున్నదని, అలా చేసినప్పుడు ఒకరు మరొకరి హక్కులను స్థాపించిన వారగుదురు. హక్కులను

| హదీస్ వాఖ్యములు | **"ఎవరైతే నాకు సలాంలు పంపుతారో వారికి సమాధానం ఇవ్వడం కొరకు అల్లాహ్ తాలా నా ఆత్మను తిరిగి పంపిస్తాడు. తద్వారా నేను వారి సలాంకు ప్రతి సలాంను పంపగలను"** |
|---|---|

దుఆ ఆశించువారు: ***Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)***

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: ***SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)***

స్థాపించినప్పుడు శాంతి ఏర్పడును. పరస్పరము శాంతి సందేశము కూడ పంపువారగుదురని నేను వారికి సమాధానం ఇచ్చితిని. అప్పుడు ఆ ఫాద్రి ఈ నిర్వచనమును నేను మొదటి సారి విన్నాను. నాకు చాలా నచ్చినదని తెలిపెను.

కావున నేడు ఇస్లాం మాత్రమే వ్యవహారము లన్నింటికి సరైన మార్గమును సూచించును. కాని దానిని ఆచరణాత్మకంగా చూపకుండ ప్రపంచమును మనవైపు మరల్చుకోలేము. మనము ఇతరుల హక్కులను తీసుకోవడమును వీడడమే గాకుండ శాంతిని స్థాపించుటకు మనము మన హక్కులను కూడ త్యాగము చేయవలసి వచ్చినచో త్యాగము చేసినప్పుడే శాంతి స్థాపితమగును. మన హక్కులను వీడడంలో మనకు ఎలాంటి నష్టము కలుగదు. ఎందుకనగా ఒక సమాజంలో ఇరువైపుల నుండి పరస్పరం హక్కులను చెల్లించుటకు ప్రయత్నములు కొనసాగుచున్నచోఒకవేళ రెండవ వ్యక్తి విశ్వాసుడైనచో అతడు ఏనాడు అన్యాయంగా ఇతరుల హక్కులను ఆశించడు. ఎప్పుడైతే ఈ మార్పు సంభవించునో అప్పుడు ఇతరుల హక్కులను ఏ ఒక్కరు ఆశించరు. కాని బాధ కరమైన విషయం ఏమిటనగా కొన్ని సార్లు మన జమాఅత్ లోని వారు కూడ తమ సోదరుల హక్కులను హరించివేసినట్లు లేదా తమ బంధువుల హక్కులను హరించివేసినట్లు మన ఖజాలో కూడ పిర్యాదులు అందుచున్నాయి. ఒకవేళ మనము ఈ ఇస్లాం భోధనలపై ఆచరించినచో ఖజాలోని అనేక సమస్యలకు పరిష్కార మార్గం లభించును.

తగాదాలను రూపుమాపడం కొరకు ఇస్లాం భోధనలు మనకు ఏమి నేర్పుచున్నవి, మరియు అనుచరుల నడవడిక ఏవిధముగా నున్నదని మనము చూసినచో మనకు హదీసుల ద్వారా అనేక విషయములు తెలియును. ఒకసారి హజ్రత్ ఇమామ్ హసన్ (ర.అ) మరియు ఇమామ్ హుస్సైన్ (ర.అ) మధ్య ఏదో తగాద తలెత్తెను. సోదరుల మధ్య అప్పుడప్పుడు చిన్న చిన్న తగాదలు జరుగుతుంటాయి. వాధనలు జరుగుతుంటాయి. హజ్రత్ ఇమామ్ హసన్ (ర.అ) వ్యక్తిత్వం చాలా సున్నితమైనది, నెమ్మదస్తులు, కాని హజ్రత్ ఇమామ్ హుస్సైన్ (ర.అ) వ్యక్తిత్వం ఉద్రేకమైనది, వారి మధ్య జగడం జరిగిన సందర్భములో హజ్రత్ ఇమామ్ హుస్సైన్ అధికంగా కఠినత్వంను ప్రదర్శించిరి. అయిన కూడ హజ్రత్ ఇమామ్ హసన్ (ర.అ) సహనంను, ఓర్పును వహించిరి. ఆ తగాద సమయంలో ఇతర అనుచరులు కూడ అచట ఉండిరి. తగాద ముగిసిన తదుపరి రోజు హజ్రత్ ఇమామ్ హసన్ ( ర.అ) తొందర తొందరగా ఎటో వెళ్ళు చుండగా ఒక వ్యక్తి చూసి మీరు ఎక్కడికి వెళ్ళుచున్నారని వారిని అడిగెను. అప్పుడు హజ్రత్ ఇమామ్ హసన్ (ర.అ) నేను హుస్సైన్‌ను క్షమాపణలు అడుగుటకు వెళ్ళుచున్నాని తెల్పిరి. అందుకు ఆ వ్యక్తి నీవు క్షమాపణ అడగడం ఏమిటి? నిన్న తగాద జరుగుచున్న సమయంలో నేను కూడ అక్కడే ఉన్నాను, అంతేగాక హుస్సైన్‌యే మీతో కఠనంగా వ్యవహరించడాన్ని మేమందరం చూసినాము. కావున వారే మిమ్ములను క్షమాపణ అడుగవలయును. మీరు వారిని క్షమాపణ అడుగకూడదనెను. అందుకు హజ్రత్ ఇమామ్ హసన్ (ర.అ) మీరు చెప్పినది కూడ నిజమే కాని ఎప్పుడైన ఇరువురు వ్యక్తులు తగువులాడుకున్న పిదప వారిరువురిలో ఏవరైతే ముందుగా సందిచేసుకొనునో వారు రెండొ వ్యక్తి కన్న 500 సంవత్సరములు ముందుగా స్వర్గములో ప్రవేశించెదరని హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినట్లు నాకు ఒక అనుచరుడు వివరించెను. కావున ఈ విషయమును వినడంతోనే నా హృదయంలో కల్గిన ఆలొచన ఏమనగా నేను నిన్న హజ్రత్ హుస్సైన్ నుండి కఠినత్వంను సహించినాను, అంతేగాక వారు నాతో దుర్భషలాడిరి. ఇలాంటి పరిస్థితులలో ఒకవేళ హుస్సైన్ క్షమించమని నావద్దకు వచ్చినచో, వారే ముందుగా సంది కుదుర్చుకున్నచో, నేను ఇరు లోకములలో నష్టపోవుదును. ఈ లోకములో కూడ నేను కఠినత్వంను సహించాను, పరలోకములో కూడ వెనుకంజలో ఉండెదను. అందుకే నేను తీసుకున్న నిర్ణయము ఏమనగా నాపై కఠినత్వం ప్రదర్శించినచో ప్రదర్శించని, కాని నేను ఇప్పుడు వారికన్న ముందే క్షమాపణ కోరుకొని వారికన్న 500 సంవత్సరములు ముందుగానే స్వర్గములో ప్రవేశించ దలుచుకున్నాను. అందుకే నేను వడి వడిగా క్షమాపణ కొరుటకు వెళ్ళు చున్నాని సమాధానం ఇచ్చిరి.

( సేకరణ: అల్ ఫజల్ మే23,1944, పుట 4. కాలం 2-3, సంపుటి 32, సంఖ్య 119) ఈ ఇస్లాం భోధనలను మనము ఆచరించుటకు ప్రయత్నించ వలెయును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి వద్ద వినిన మరోక వినోద కథను వినిపించుతు హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) ఇలా తెల్పిరి: బహుశా ఇది హరీరి (ఇది ఒక అరభి పుస్తకము పేరు) లోని కథ, ఒక అతిథి స్నానము చేయుటకు ఒక స్నానవాటిక వద్దకు వెళ్ళను, ఆ స్నానవాటిక యజమాని దాని చుట్టు సేవకులను నియమించెను. కొన్ని దేశాలలో స్నాన వాటికలు ఉండును, వాటికి సేవకులను నియమించెదరు, వారు అతిథులకు స్నానములు చేయించెదరు, శరీరమునకు మెరుగులు పెట్టెదరు. అనుకోకుండ ఒక రోజు ఒక అతిథి వచ్చెను, కాని ఆ సమయంలో యజమాని లేకుండెను. ఆ అతిథి స్నానము చేయుటకు స్నానవాటిక లో ప్రవేశించగానే సేవకులందరు వచ్చి ఆ అతిథిని అతుకుపోయిరి. సాధారణంగా తలను సునాయసంగా రుద్దవచ్చును, కావున అందరు తలను పట్టుకొనిరి, వారిలో ఒకరు ఇది నా తల అని అనగా, మరొకరు ఇది నా తల అని అనుకొనసాగిరి. వారి ఈ మంతనాలు పెరిగి ఘర్షణకు దారి తీసెను. చివరికి పరస్పరం కత్తులతో గాయ పర్చుకొనిరి. కలకలము రేగటంతో పోలిసులు రంగ ప్రవేశం చేసిరి. సమస్యను కోర్టుకు తీసుకవెళ్ళిరి, కోర్టులో కూడ ఒక సేవకుడు ఇది నా తలయే అని వాదించగా మరొక సేవకుడు ఇది నా తలయే అని వాదించెను, చివరికి న్యాయ మూర్తి స్నానము చేయు అతిథిని అడుగగా ఆ అతిథి అయ్యా! వీరివురికి తలలేదు, వీరు మూర్ఖులు, వీరి మాటలకు నాకు ఎలాంటి ఆశ్చర్యం కలుగడం లేదు, కాని మీరు కూడ ఈ తల ఏవరిదని అడుగుచున్నందుకే నాకు ఆశ్చర్యము కలుగుతున్నది. వాస్తవానికి ఈ తల అతనిది కాదు, ఇతనిది కాదు, కేవలం అది నా తల మాత్రమే.

ప్రపంచపు తగాదలన్నియు ఈ విధముగ మూర్ఖంగానే ఉండునని తెల్పడం కొరకే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ వినోద కథను వినిపించిరి. ఇది నాది, అది నీది, సేవకులకు ఏమియు ఉండదు. ఒక స్వచ్ఛమైన ముసల్మాను లక్షణం గూర్చి ఇచట పెర్కొనడం జరిగినది. ఎప్పుడైతే తనకు తాను నేను దైవ దాసున్ని అని ఒక వ్యక్తి ప్రకటించు కొన్నప్పుడు అప్పుడు అతనికి తనదంటు ఏమియు ఉండదని దాని అర్థం. స్వచ్ఛమైన దైవదాసుడు ఏనాడు ఇది నీది, అది నాది అని సంభాషించడు. అతడు దైవ దాసుడు, ఎప్పుడైతే అతడు దైవ దాసుడనని తెలుపుకొనునో, అనాటి నుండి అతనిదంటు ఏమియు యుండదు, అంతా దైవమునకు చెందినదై యుండును. స్వచ్ఛమైన విశ్వాసుడిగా మార్పు చెందిన తరువాత ప్రతి ఒక్కటి దైవానిదే అని సంభాషించును. ఈ స్థాయికి చేరుకున్న తరువాత నీది, నాది అనే ప్రశ్నయే తలెత్తదు అనే కోణంలో ఈ సంఘటనను వినిపించడం జరిగినది.

హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) మరల ఇలా తెల్పిరి: పవిత్ర ఖుర్‌ఆన్‌ను పఠించి చూడుము. అందులో హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లంనకు "అబ్దుల్లాహ్" దైవ దాసుడనే నామకరణం చేయడమైనది. "లమ్మా ఖామా అబ్దుల్లాహ్" అనగా మనము దేవుని దాసులమైనప్పుడు మనదంటు ఏమియు ఉండదు. సర్వస్వమంతయు దేవునికే చెందినది. అందువలనే పవిత్ర ఖుర్‌ఆన్‌లో మేము విశ్వాసుల నుండి ధనము, ప్రాణమును తీసుకొందుము అని విపులీకరించి తెలుపడమైనది. బందు మిత్రులు, స్నేహితులందరు ప్రాణపు కోవలోకే వచ్చును. మిగిలిన సంపధంతయు ధనపు కోవలోకి వచ్చును. మానవుడు ఈ రెండింటికే యజమానిగా ఉండును. కాని విశ్వాసుల నుండి ఈ రెండింటినే మేము తీసుకొన్నామని అల్లాహ్ తాలా ఖుర్‌ఆన్ షరీఫ్‌లో తెలుపుచున్నాడు. మేము వారి ప్రాణమును కూడ తీసుకున్నాము, వారి ధనమును కూడ తీసుకున్నాము. మీరు ఇది నాది, అది నీది అని తగువులాడు కోకూడదని మేము వాటిని తీసుకున్నామని, మీరు తగువులాడు కోకూడదని దాని భావం. ఇచట నీది, నాది అనే ప్రశ్నయే తలెత్తకూడదు. నీవు నీ గమ్యస్థానంను చేరుకొనుటకు ప్రయత్నమును కొనసాగించుము. అతనిని ఎందుకు అధ్యక్షున్ని చేశారనే ప్రశ్నలను వదిలి వేయుము. ( ఇచట ఎన్నికల ఆంశం, అధికారుల ఆంశంలు వచ్చినవి, మరికొందరు మీరు అతనిని నమాజ్ చేయించుటకు ఎందుకు నియమించారు, మేము వారి వెనుక నమాజ్ సలుపము అని తగువులాడెదరు.) మరికొందరు అతనిని ఎందుకు అధ్యక్షులుగా నియమించారు. ఇతనిని ఎందుకు నియమించలేదని, లేదా ఎప్పటి వరకైతే మీరు ఫలాన వ్యక్తిని ఇమామున్సలాత్‌గా నియమించరో అప్పటి వరకు మేము అతని వెనుక నమాజ్ సలుపము అని అంటూ ఉంటారు.

( సేకరణ: ఖత్బాతే మహమూద్ సంపుటి 16, పుట 270-271)

ఈ విషయాలన్నియు కేవలం ఆలకించడం కొసం కాదు. మరికొందరు బహుశా ఇలాంటి వారందరు హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) కాలంలో ఉండేవారని భావించుకొందును. కాని నేడు కూడ ఇలాంటి పిర్యాదులు అందుచున్నాయి. వారి కాలంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరవర్గం ఒకటి ఉండేది. అట్టి జగడపు స్వభావం గలవారిని సంస్కరించేవారు. కాని మనము ప్రవక్తృత్వ కాలము నుండి దూరము పోవుచున్నాము. ఇక ముందు కూడ దూరము వెళ్లెదము. కావున ఈ కాలంలోనే మనము ఇటువైపు దృష్టిని సారించవలయును. మనము చాలా జాగ్రతలను తీసుకొనవలయునని గతంలో

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 6. Thursday, 22, JUL 2021 Issue No. 29.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.575/- (Per Issue: 11/- ) (WEIGHT: 20-50, grms / issue)

కూడ నేను సూచించినాను. మనము ఏవిధముగా దైవ దాసుని హక్కును చెల్లించగలమో, మనము ఏవిధముగా మన అహంకారము, మొండితనమును వీడగలమో, మరియు మనము ఏవిధముగా అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు ప్రయత్నములను కొనసాగించగలమో అవగాహన కల్పించు ప్రణాళికలను రూపొందించుకోవలసిన అవసరం గతంలో కన్న నేడే అధికంగా గలదు. ఎన్నికల సమయంలో కూడ ఇలాంటి సమస్యలు తెలెత్తును. కొన్ని సందర్భాలలో అధిక ఓట్లు పొందిన వ్యక్తికి బదులు ఇతరులను నియమించినచో ఇలాంటి సమస్యలు అధికమై లేఖలు వ్రాస్తూ ఉంటారు. ఈ సం॥ కూడ ఎన్నికల సంవత్సరము. జమాఅత్ పరంగా ఈ సం॥ ఎన్నికలు జరుగును. కావున ఈ విధమైన స్వభావం గలవారు తమ ఆలోచనలను సంస్కరించుకోవలసిన అవసరమున్నది. దు:ఆ చేసిన తరువాత సంబంధ భాంధవ్యాలను, బంధు ప్రీతిని వీడి తమ ఓటు హక్కును సరియైన విధానంలో ఉపయోగించు కొనవలయును, ఓటు ద్వారా తమ అభిప్రాయంను తెలుపవలెయును. అనంతరం వెలువడిన తీర్పును ఆమోదించవలెయును. తమ వ్యక్తిగత విషయములను పూర్తిగా వీడి ఓటు వేయవలెను. ఉపశాఖలలో కూడ ఇలాంటి సమస్యలు తలెత్తుచున్నవి. రెండు మూడు రోజుల క్రితం ఒక దేశంలో మహిళ మండలికి సంబంధించిన ఎన్నికలు జరిగినవి. ఫలానా వ్యక్తిని ఎందుకు నియమించినారు, ఫలానా వ్యక్తిని ఎందుకు నియమించలేదని, ఆమె ఇటువంటది, అటు వంటిదని నాకు ఒక లేఖ వచ్చినది. కావున ఇటువంటి మూర్ఖత్వపు ఆలోచనల నుండి దూరముండవలెను. ఎవరిని నియమించిన, ఎంత కాలము కొరకు నియమించినా అప్పటి వరకు వారికి పూర్తిగా సహాకారమందించవలెను.

హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) మరొక విషయమును ఇట్లు ప్రస్తావించిరి. ఆ విషయం ఏమనగా విశ్వాసులు దృఢ సంకల్పముతో ప్రయత్నించి, దానిని చివరి వరకు చేర్చవలెను. పూర్తిగా ఇతరులపై ఆధారపడే బదులు అధికారులైనను, పదవిదారులైనను కేవలము తమ సిబ్బందిపై ఆధారపడకూండ స్వయముగా పర్యవేక్షించవలెను. Involve అగుటకు ప్రయత్నించవలెను. అప్పుడే సరియైన రీతిలో పని పూర్తి అగును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వినిపించిన మరో కథనమును హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) ఇలా వివరించిరి. ఒక ధనవంతునికి ఒక ధర్మసత్రం ఉండేది. ప్రతి రోజు ఆ సత్రం నుండి అనేక సంఖ్యలో అన్నార్తులు భోజనం చేసేవారు. కాని నియమావళిని సరిగా పాటించనందున అచట అస్థవ్యస్థత అధికంగా ఉండేది. అతను ధనవంతుడైనను అతనిలో పర్యవేక్షణ ధక్షత లేకుండెను. పర్యవేక్షణ వైపు శ్రద్ధకూడ లేకుండెను. సేవకులందరు కృతఘ్నులు, కుటిల స్వభావం గలవారు. సరుకులు తెచ్చు వారిలో కొందరు అధిక ధరలకు తక్కువ సరుకులు తెచ్చేవారు. మరికొందరు వంటవారు వాటిలో నుండి కొంత సరుకును తమ గృహాలకు తీసుకవెళ్ళేవారు. వంటలు వడ్డించేవారిలో కొందరు తామే స్వయంగా భుజించేవారు , మరియు తమ బంధు మిత్రులకు కూడ వడ్డించేవారు. మరికొంత భోజనంను వారు అటు ఇటు చేసి వృధా చేసేవారు. అదే విధముగా గోధాముకు చెందినవారు గోధాముల ద్వారాలను రాత్రి వేళలో కూడ తెరచి ఉంచేవారు. అందుకే రాత్రి వేళలో కుక్కలు, నక్కలు వచ్చి గోధాములోని సరుకులు తినేవి, వృదా చేసేవి. ఫలితంగా ఆ ధనవంతుడు చాలా అప్పుల పాలైనాడు. 20 సంవత్సరముల అస్థవ్యస్థత తరువాత మీరు అప్పుల భారిన పడినారని వారికి తెలుపడం జరిగినది. ఆ ధనవంతునిలో దాతృత్వము ఉన్నందున అతడు ఆ ధర్మ సత్రంను మూసివేయుటకు వెనుకంజ వేసెను. కాని అప్పులను చెల్లించవలెననే తపన కూడ వారిలో ఉండెను. అందుకొరకు అతను తన మిత్రులందరిని సమావేశపర్చి నేను ఈ విధముగా అప్పుల భారిన పడినాను . నా ధోషాన్ని ఏ ఒక్కరు కూడ చూపలేదు, నాకు సలహాలు ఇవ్వలేదని విచారం వ్యక్తపర్చెను. అందుకు అతని మిత్రులు గోధాముకు తలుపులు లేనందున రాత్రింభవళ్ళు కుక్కలు, నక్కలు వచ్చి సరుకులను వృధా చేసేవి, కావున వెంటనే తలుపులు భిగించినచో సరకులను కాపాడు కోవచ్చునని సలహానిచ్చిరి. అప్పుడు ఆ ధనికుడు తలుపులు భిగించమని ఆదేశించగా తలుపులు భిగించడమైనది. కథలలో ఇది ఒక కథ, కావున కథలలో కుక్కలు, నక్కలు ఇతర జంతువులన్నియు మాట్లాడుతుంటాయి. హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) తన ప్రస్థావనను కొనసాగించుతు మరల ఇలా తెల్పిరి: రాత్రి వేళలో కుక్కలు. నక్కలు తమ అలవాటు ప్రకారం గోధాముకు చేరుకొనగా, గోధాముకు తలుపులు భిగించి ఉండడంను చూసి గోల చేయడం ప్రారంభించాయి. వారి గోలకు ఒక వృద్ధ నక్క లేదా కుక్క అచటికి చేరుకొని మీరెందుకు గోల చేయుచున్నరని అడుగగా, మిగిలిన జంతువులన్నియు గోధామునకు తలుపులు భిగించినారు, మన ప్రాంత కుక్కలు, నక్కలన్నియు ఈ గోధాము నుండే తమ తమ ఆకలిని తీర్చుకొనేవి, ఇప్పుడు మేము ఎక్కడి నుండి మా ఆకలిని తీర్చుకొనవలెనని తమ గోడును వెల్లబుచ్చెను. అందుకు ఆ వృద్ధ జంతువు మీరు అనవసరంగా భయపడుచు, గోల చేయుచు సమయాన్ని వృదా చేయుచున్నారు. 20 సంవత్సరముల నుండి తన ధనాన్ని కొల్లగొట్టుచున్న నిమ్మకు నీరెత్తనట్లుగా కూర్చోనియున్న ఆ వ్యక్తి గోధాముకు తలుపులు భిగించగానే వాటిని మూసివేయుచున్నారా? లేదా అని చూసుకొగలడా, కావున మీరు అధైర్య పడకుము అని వారికి నచ్చజెప్పెను.

ఇది కథయే అయినను ఇందులో "ఒకవేళ ఇలా చేసినచో" లేదా ఇలా "చేసినచో" ల మధ్యగల వ్యత్యాసమును మనకు తెలుపుచున్నది. కుక్కలు, నక్కలు ఒక వేళతాను తలుపులు మూసివేసినచో మనము ఎక్కడి నుండి మన ఆకలిని తీర్చుకొందుమని గోల చేయుచుండగా, ఆ అనుభవం గల వృద్ధ జంతువు ఆ వ్యక్తి అనగా ఆ ధనికుడు అలా చేయలేడు, అటు వైపు అతను శ్రద్ధ చూపలేడని, మీరు అనవసరంగా కంగారు పడవద్దని వాటిని నచ్చజెప్పడం జరుగుచున్నది. ఈ కథను తెలుపుచు హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) ఇట్లనిరి. మన జమాఅత్ సభ్యులు ఆశించనిచో ఏమియు జరగదు. కాని వారు ఆశించినచో పెద్ద పెద్ద కష్టతరమైన పనులు కూడ కొన్ని రోజులలో పూర్తి చేయుదురు.

మరల హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) వారి బాల్యంలో వినిన కథలలో ప్రసిద్ధి చెందిన కథ అలా ఉద్దిన్ అద్భుత దీపం కథ అని, దానిని ఈ విధముగా తెల్పిరి: అలా ఉద్దిన్ ఒక బీధవ్యక్తి, అతనికి ఒక దీపం దొరికినది. అతను ఆ దీపంను రాసిన ప్రతిసారి ఒక భూతం ప్రత్యక్షమయ్యేది, ( ఈ కథ పిల్లల కొరకు కల్పించబడినది) ఆ భూతంనకు ఏ పని చెప్పిన అది క్షణాలలో ఆ పనిని చేసిపెట్టేది. ఉదాహారణకు ఆ భూతంను ఏదైన భవన నిర్మాణం చేయమని ఆదేశించినచో మనము చూస్తుండగానే అది భవనాన్ని నిర్మించేది. బాల్యంలో మేము అలా ఉద్దిన్ దీపంను నిజమైన అద్భుత శక్తులు గల దీపంగా భావించేవారము. అప్పుడు మాకు ఇంతటి జ్ఞానం లేకుండెను. కాని యవ్వనంలోకి అడుగుపెట్టగానే అది కేవలం కల్పితమైనదని, అది ఒక ఊహా భరితమైనదని భావించితిమి. దానిని కేవలం ఒక కథగానే చెప్పుకొంటిమి. కాని వృద్ధాప్యంలోకి వచ్చినప్పుడు ఆ దీపం నిజంగా ఉన్నట్లు అనిపించుతుంది, ( వృద్ధాప్యంలోకి రాగానే ఆ దీపం నిజంగా ఉండే ఉంటుందని హజ్రత్ ముస్లెహ్ మౌవూద్( ర.అ) తెలుపడం వలన ఇక్కడ కూర్చున్న వారు ఆశ్చర్యపోతున్నట్లు ఉన్నారు) అలా ఉద్దిన్ దీపం తప్పక ఉన్నది. కాని అది నూనేతో వెలుగు దీపం కాదు, అది కేవలం దృడ సంకల్పముతో వెలుగు దీపం. వాస్తవానికి దృడ సంకల్పం, పట్టుదల అనేవి దేవుని సుగుణాలలోనివి, కావున అల్లాహ్ తాలా ఏవరికైతే ఆ సుగుణాలను దీపంగా ప్రసాధించునో, వారు ఆ దీపంను కుదిపెదరు. ఎలాగైతే అల్లాహ్ తాలా "కున్" అనగానే అది తన పనిని తాను చేసుకుంటు పోతుందో, అలాగే అతనిని అనుసరించుచు, అతను నిర్ధేశించిన సూత్రాలను పాటించుచు, అతని ఆజ్ఞాలను శిరసావహించుచు, ( ఇవన్నియు నిబంధనలు) అతనిని వేడుకొనుచు, అతని సహయంను ఆర్జించుచు, ఏ మానవుడైన "కున్" అని అదేశించినచో అది ఖచ్చితంగా నెరవేరును. మొత్తమునకు బాల్యంలో అలా ఉద్దిన్ దీపం కథకు అభిమానుల మైనాము, యుక్త వయస్సులో మా అలోచనలు తారుమారైనావి, కాని వృద్ధాప్యంలో చాలా అనుభవం తరువాత అలా ఉద్దిన్ దీపం కథ నిజమైనదని విశ్వసించినాము. కాని దీనిని కేవలం ఒక ఉదాహారణ రూపంలో పేర్కొనడమైనది.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz